30 గంటల నిరసన దీక్షను విజయవంతం చేయండి

సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా ఉన్న కృష్ణా జలాల పునర్ పంపిణీపై గెజిట్ నోటిఫికేషన్ కు వ్యతిరేకంగా రాష్ట్రంలో కరువు పరిస్థితులను పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ ఈనెల 20, 21 తేదీలలో విజయవాడలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జరిగే 30 గంటల నిరసన దీక్షను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ అన్నారు. బుధవారం స్థానిక అమర్ భవన్ లో వీటికి సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కరువు పరిస్థితుల్లో దారుణంగా ఉన్న ప్రభు త్వం పట్టించుకో వడంలేదని తెలిపారు. జిల్లావ్యాప్తంగా సుమారు 80,000 ఎకరాల్లో వరి పంట పూర్తిగా ఎండి పోయిందని, సుమారు లక్షల ఎకరాల్లో సాగు నీటి ఎద్దడి కనబడు తుంది అన్నారు. జిల్లాలో ఉన్న రైతులంతా ఇబ్బం దులకు గురి అవుతున్నప్పటికీ జిల్లా మంత్రులకు రైతులు సమస్యలు కనబడటం లేదా అని ప్రశ్నించారు. లక్షలాది ఎకరాల్లో వర్షాలు లేక పంటలు పూర్తిగా ఎండిపోయినప్పటికీ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించకపోవడం అన్యాయం అన్నారు. చంపావతి ,వేగావతి ,సువర్ణముఖి , గోముకి వంటి నదులు అనేక జీవగడ్డలతో పాటు రాష్ట్రంలో మరెక్కడా లేని చెరువులు ఉన్నాయి గానీ వాటి నిర్వహణను పాలకులు గాలికి వదిలేయడంతో జిల్లాలో చాలావరకు వర్షాధారంతోనే సాగు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అయితే ప్రస్తుతం వర్షాకాలంలో కనీస వర్షాలు పడకపోవడంతో రైతులంతా కన్నీరు పెడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జిల్లాలో ఉన్న రైతులకు న్యాయం చేసేందుకు ప్రయత్నం చేయాలన్నారు ఈనెల 20, 21 తేదీలలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో విజయవాడలో జరిగే నిరసన దీక్షకు జిల్లాలో ఉండే రైతులతోపాటు ప్రతి ఒక్కరు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శులు బుగత అశోక్, అలమండ ఆనందరావు, కార్యవర్గ సభ్యులు ఎస్ రంగరాజు, బాయి రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఫార్మా కంపెనీలో 18న జాబ్ మేళా

విశాలాంధ్ర-విజయనగరం: హైదరాబాద్‌లోని ప్రముఖ ఫార్మా కంపెనీ ఎంఎస్ఎన్ లేబరేటరీస్ లిమిటెడ్‌లో ఉద్యోగాల భర్తీ కోసం విజయ నగరంలో జాబ్ మేళా జరగనుంది. ఈ నెల 18 న తేదీ శనివారం ఉదయం 10:00 గంటల నుండి స్థానిక ఆర్‌కె డిగ్రీ కాలేజ్‌లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. అర్హతలు : విద్యార్హతలు : ఇంటర్మీడియట్ (ఎంపీసీ, బైపీసీ, ఫార్మాటెక్, ఎంఎల్‌టి (బ్రిడ్జి కోర్సు) 2022, 2023 సంవత్సరాలలో పాసైన స్త్రీ, పురుష అభ్యర్థులు అర్హులు. వయస్సు: 20 సం లోపు ఉండాలి. వేతనం నెలకు 11వేలు జీతం ఉంటుంది. సబ్సిడీ క్యాంటీన్ మరియు మొదటి రెండు సంవత్సారాలు సబ్సిడీపై హాస్టల్ వసతి కలదు. కంపెనీ నుండి ఉచిత ట్రాన్స్ పోర్ట్ సదుపాయం కలదు. ఎంపిక అయిన అభ్యర్థులకు కంపెనీవారి నిధులచే ప్రముఖ యూనివర్సిటీ నుండి 3 సంవత్సరాల డిగ్రీ చదివించబడుతుంది. వివరాలకు సెల్ నెంబరు 9182063878 ను సంప్రదించవచ్చు.

పుస్తక ప్రదర్శన, మాదక ద్రవ్యాలపై అవగాహన

విశాలాంధ్ర -తెర్లాం: మండలంలో తెర్లాం శాఖా గ్రంథాల యంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు జరిగింది. మాదకద్రవ్యాలపై అవగాహనకు స్థానిక మహిళా పోలీస్ కే.రమా తెలియ జేశారు. గ్రంథాలయం ప్రాము ఖ్యత అతిథిగా వచ్చిన స్థానిక హైస్కూల్ తెలుగు మాస్టారు ఎస్.తిరుపతిరావు గ్రంథాలయాలు ఉపయోగాలు తెలియజేశారు. కార్యక్ర మానికి తిరుపతి మాస్టారు, మహిళా పోలీస్ అర్.రమా, అంగనవాడి టీచర్ శ్రీదేవి పాల్గొన్నారు అని స్థానిక గ్రంథాలయ అధికారి సి.హెచ్ కృష్ణ మూర్తి తెలిపారు.

జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకం

బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి

విశాలాంధ్ర-మెంటాడ: విద్యార్థినీ విద్యార్థులు విద్యార్థి దశలో సోషల్ మీడియాకు సెల్ఫోన్లకు దూరంగా ఉండాలని అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్పర్సన్ కేసలి అప్పారావు అన్నారు. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా బుధవారం మండలంలోని కేజీబీవీ పాఠశాలను ,గుర్ల తమ్మి రాజుపేట గ్రామంలో గల జడ్పిహెచ్ స్కూల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశ ఎంతో కీలకమైనదని అభ్యసించుటయే కాకుండా ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తెలిపిన ప్రతి విషయాన్ని పాటించి వ్యక్తిగత జీవితంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వసతి గృహం సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని బాలలతో పని చేయించడం సహించని నేరమని విద్యార్థులకు తరచూ వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఎల్లవేళలా పనిచేయాలని సచివాలయం మహిళ పోలీస్ తరచుగా కేంద్రాన్ని పర్యవేక్షణ చేస్తూ ఉండాలని ఫిర్యాదు ల పెట్టెను అందు బాటులో ఉంచాలని ఆయన తెలిపారు. ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు బాలల వారోత్సవాలను రాష్ట్రమంతటా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం వంటగదిని భోజనాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జిటి పేట జడ్పిహెచ్ స్కూల్లో బాలలకు క్విజ్ పోటీలు నిర్వహించి కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

బాబు షూరిటీ-భవిష్యత్ గ్యారంటీ

జిల్లా టీడీపీ అధ్యక్షులు కిమిడి నాగార్జున

విశాలాంధ్ర-మెరకముడిదాం : రాష్ట్రతెలుగుదేశం పార్టీ ఆదేశాలు మేరకు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సూచనలతో మండలం తెలుగుదేశం పార్టీ మెరకముడిదాం, గరుగుబిల్లి గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం బుధవారం నాడు జరిగింది. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిధిగా జిల్లా తెలుగుదేశం అధ్యక్షులు కిమిడి నాగార్జున హాజరు అయ్యారు. ఇంటికి వెళ్లి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కరపత్రాలును పంపిణీ చేసి కార్యక్రమం ప్రాదాన్యతను ప్రజలుకు వివరించారు. ఈ సందర్బంగా నాగార్జున మాట్లాడుతూ 2024లో టిడిపి జనసేనల సంయుక్త పార్టీ అధికారంలోకి వస్తే భవిష్యత్ గ్యారంటీ లోని అన్ని వాగ్దానాలును అమలు చేయటం తో పాటు మన రాష్ట్ర అభివృద్ధికి పురోగతికి సమన్వయం తో సమిష్టిగా పనిచేయటం జరుగుతుంది అని ఆయన అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఆరాచక పాలన జరుగుతుందని విమర్శించారు. ప్రజలు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పటం ఖాయం అన్నారు. కార్యక్రమంలో మండల దేశం పార్టీ అధ్యక్షులు టి.సన్యాసినాయుడు, యువత అధ్యక్షులు చల్లా శ్రీరామ్, ప్రధాన కార్యదర్శి కె ధనుంజయ, ఉపాధ్యక్షులు పి సన్యాసినాయుడు, డాక్టర్ శివ, భాస్కర్ రాజు, కృష్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలలో విద్యార్థులకు పుస్తక ప్రదర్శన

విశాలాంధ్ర-చీపురుపల్లి: జి.అగ్రహారం ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రజా గ్రంథాల యం ఆశయ సంస్థ ఆశయ రూరల్ లైబ్రరీ వారి ఆధ్వర్యంలో 56 జాతీయ గ్రంథాలయం వారోత్సవాలు భాగంగా వివిధ కథలు పుస్తకాలు జాతీయ నాయకులు పుస్తకాలు విద్యార్థులు వ్రాసిన పుస్తకాలు ప్రదర్శన ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ఆశయ సంస్థ అధ్యక్షులు రెడ్డి రమణ మాట్లాడుతూ చిన్నతనంలోనే పిల్లల్లో పుస్తక పఠన అలవాటును పెంపొందించేలా తల్లిదండ్రులు చూడాలని సూచించారు. ఎన్ని పుస్తకాలు చదివితే అంత విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చునన్నారు. పుస్తక పఠన అలవాటును ప్రోత్సహించే ఉద్దేశ్యంతో విద్యార్థులకు పుస్తకాలు ఉచితంగా అందజేయడం జరుగుతుంది పుస్తక పఠనం ద్వారా భాషాపై పట్టు సాధించడం జరుగుతుంది ఇతర ప్రాంతాల సంస్కృతి, చరిత్రను తెలుసుకునే వీలు చిక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఎంవి జగన్నాథం ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

కొత్తవలస, వేపాడ, ఎల్.కోట మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి

విజయనగరం జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి డిమాండ్:

విశాలాంధ్ర-కొత్తవలస: జిల్లాలోని కొత్తవలస ఎల్.కోట, వేపాడ మండలాలను కరువు మండలా లుగా ప్రకటించాలి లేదా గ్రామాన్ని యూనిట్ గా తీసుకుని కరువు నిర్ధారణ చేయాలని విజయనగరం జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి దేగల అప్పలరాజు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పై మండలాల్లో కరువు తీవ్రంగా ఉందని, రైతులు దిక్కు తోచిన స్థితిలో ఉన్నారని, అన్నారు. పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, మేము ఎలా బ్రతకాలి పశువును ఎలా మేపాలి అని ఆందోళనతో ఉన్నట్లు, వర్షాలు పడకపోవడం వల్ల తీవ్రంగా నష్టపోయామని, అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి వరి నాట్లు వేశామని, పంటను రక్షించుకొనుటకు చెరువుల్లో బావుల్లో పెట్రోలు, డీజిల్, వాటర్ ఇంజిన్ తో పంటను తడిపినా రైతాంగానికి ఫలితం దక్కలేదని తెలిపారు.. రాష్ట్రం మొత్తంగా 400 పైన మండలాల్లో కరువు ఉంటే, ఈ ప్రభుత్వం తూతు మంత్రంగా మండలాలు 103 ప్రకటించి చేతులు దులుపుకొన్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గ్రామాల్లో సర్వే చేసి కరువు నిర్ధారణ చేసి రైతన్న ఆదుకోవాలని, లేనియెడల ఆందోళన కార్యక్రమం చేపడతామని తెలియజేశారు. ఈ సందర్భంగా కొత్తవలస మండలాన్ని కరువు మండలం గా ప్రకటించాలని, కరువు సహాయక చర్యలు వెంటనే చేపట్టాలని, అన్ని రకాల రుణాలు మాఫీ చేయాలని, ఒక ఎకరం పంటకు నష్టపరిహారం రూ.30,000 ఇవ్వాలని, పశువులకు మేత సరఫరా చేయాలని, డిమాండ్ చేస్తూ తహశీల్దార్ కి వినతి పత్రాన్ని సమర్పించారు.

అర్హులకు లబ్ధి చేకూర్చడమే జగనన్న ప్రభుత్వ ఆశయం

ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చడమే జగనన్న ప్రభుత్వ ఆశయమని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ కి మళ్ళీ జగనే ఎందుకు కావాలి' అనే కార్యక్రమంలో భాగంగా ఎస్.కోట-4 సచివాలయం పరిధిలో ఎమ్మెల్యే కడుబండి డిస్ప్లే బోర్డు ఆవిష్కరించి తదుపరి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే సచివాలయ సమావేశంలో ఆంధ్ర రాష్ట్రానికి జగనే మళ్లీ ఎందుకు కావాలి అనే విషయాన్ని లబ్ధిదారులకు వివరిస్తూ ఈ నాలుగు సంవత్సరాల కాలంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వలన చేకూరిన లబ్ధిని వివరిస్తూ గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి తేడాను వాళ్లకు తెలియజేశారు. నాడు-నేడు పథకం కింద ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులను పూర్తిస్థాయిలో అభివృద్ధితో పాటు కొత్తగా 17 వైద్య కళాశాలల నిర్మాణం చేపట్టిన సంగతిని గుర్తుచేశారు. ఇక నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు నాలుగున్నర ఏళ్ళలో రూ.1260 కోట్ల లబ్ధి కలిగిందని తెలిపారు. గత ప్రభుత్వం మ్యానిఫెస్టోను వెబ్ సైట్ నుండి మాయంచేస్తే ఈ ప్రభుత్వం ప్రకటించిన మ్యానిఫెస్టోలో 99 శాతం అమలుచేసి చూపిందని వెల్లడించారు. గ్రాఫిక్స్ మాయతో టీడీపీ ప్రభుత్వం కాలక్షేపం చేస్తే వైసీపీ ప్రభుత్వం చెప్పినవే కాకుండా చెప్పని ఎన్నో సంక్షేమ పథకాలను సీఎం జగన్మోహన్ రెడ్డి అమలుచేసి చూపించారని చెప్పారు. ఈ ప్రభుత్వాన్ని ప్రజలు మళ్లీ ఆశీర్వదించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పినిసెట్టి వెంకటరమణ, రాష్ట్ర ఫోక్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, మండల పార్టీ అధ్యక్షుడు, ఉప సర్పంచ్ మోపాడ కుమార్, జేసీజే మండల ఇంచార్జి వాకాడ సతీష్, పట్టణ పార్టీ ప్రెసిడెంట్ రెహమాన్, సచివాలయ కన్వీనర్స్ వార్డ్ మెంబెర్ గనివాడ శ్రీను, బొబ్బిలి యర్రమ్మ, పాపారావు, పుణ్యగిరి ట్రస్ట్ డైరెక్టర్ జయశంకర్, ఎంపీటీసీ అప్పయ్య,కమిరెడ్డి రంగ, నాగిరెడ్డి శ్రీరామ్మూర్తి, వైస్సార్సీపీ నాయకులు పినగంటి జగదీష్, పాల్ కుమార్, సీతంపేట నాయకులు రమణ, మండల సోషల్ మీడియా ఇంచార్జి మామిడి శంకర్, మోపాడ కోటి, బలగం సంతోష్, గృహసారధుల మాదాబత్తుల శ్రీని వాసరావు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రారంభం కాని విశాఖ-రాయపూర్ హైవేపై ఘటన

విశాలాంధ్ర-జామి: మండల కేంద్రానికి సమీపంలో నిర్మాణంలో ఉన్న విశాఖ-రాయపూర్ జాతీయ రహదారిపై ఓమోటార్‌సైకిల్‌ను గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మోటార్ సైకిలిస్ట్ అక్కడికక్కడే మరణించాడు. పోలీసులు అందించిన వివరాల మేరకు గంట్యాడ మండలంలోని లక్కిదాం గ్రామానికి చెందిన కిలపర్తి తిరుపతిరావు(48) కొత్తవలసలోని శారదా కంపెనీలో రోజువారీ కూలీగా పనిచేస్తున్నాడు, విధులు ముగించుకుని మంగళవారం రాత్రి 7గంటల సమయంలో విశాఖ-రాయపూర్ హైవేపై వస్తుండగా విజినిగిరి వంతెన సమీపంలో గుర్తు తెలియన వాహనం మోటార్ సైకిల్‌ను బలంగా ఢీకొట్టింది. ఈప్రమాదంలో తిరుపతిరావు తలకు, కాళ్లకు తీవ్రంగా గాయలై అక్కడికక్కడే మరణించాడు. ఇది గుర్తించిన స్థానికులు, నిర్మాణ దారులు పోలీసులకు సమాచారం అందించారు. తిరుపతిరావు భార్య మంగమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇన్‌చార్జి ఎస్ఐలోవరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదకరంగా మారిన విశాఖ-రాయపూర్ గ్రీన్‌ఫీల్డ్ హైవే

మండలంలో అలమండ నుంచి జిన్నవలస వరకు విశాఖ రాయపూర్ జాతీయ రహదారి పరిది ఉంది. ఈరహదారి ప్రస్తుతం పూర్తి దశలో ఉండడంతో పలువురు రాకపోకలు సాగిస్తున్నారు. అయితే రహదారి నిర్మాణానికి భారీ వాహనాలు నిత్యం రాకపోకలు సాగిస్తున్నాయి. రాత్రనకా పగలనకా తిరుగుతున్నాయి. రహదారిలో ఎక్కడ మలుపులు ఉన్నాయో, ఎక్కడ యూటర్నింగ్‌లు పెట్టారో గమనించడం కష్టతరంగా మారింది. అలాగే రాత్రి సమయంలో వాహనాల రాకపోకలను గుర్తించడం కష్టంగా ఉంది. కానీ గంట్యాడ, కొత్తవలస మండలాలకు వెళ్ళేందుకు ఈహైవే దగ్గర దారిగా ఉండడంతో వందలాదిగా ప్రయాణీకులు హైవేను వినియోగించుకుంటున్నారు. ఇది ప్రమాదాలకు దారితీస్తోంది. తాజాగా జరిగిన రోడ్డు ప్రమాదంతో ప్రయాణీకులు మరింత జాగ్రత్త పడాలని స్థానికులు కోరుతున్నారు.

టిడ్కో జి ప్లస్ త్రీ గృహ సముదాయాల నిర్మాణ పనులు డిసెంబర్ లోగా పూర్తి చేయాలి

మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణంలో టిట్కో జి ప్లస్ త్రీ గృహ సముదాయాలు నిర్మాణ పనులు డిసెంబర్ లోగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందిని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ఆదేశించారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా టిడ్కో సూపర్వైజర్ తో కలిసి టిడ్కో జిం 3 గృహ సముదాయాలను పరిశీలించారు. గృహ సముదాయాలను డిసెంబర్ నెల ఆఖరి లోగా లబ్దిదారులకు అందించే దిశగా పనులు జరుగుతున్నందున ప్రస్తుతం జరుగుతున్న పెయింటింగ్, మౌలిక సదు పాయాల పనులు పరిశీలించారు. ఫ్లోరింగ్, తలుపులు, కిటికీలు మరియు టాయిలెట్ పనుల యొక్క నాణ్యతను పరిశీలించి టిడ్కో సూపర్వైజర్ వారితో చర్చించి పనుల వివరాలు తెలుసుకున్నారు. ఇంకనూ వేయవలసిన రోడ్లు, డ్రైన్లు, సీవరేజ్ నెట్వర్క్ పనుల గురించి చర్చించి తగు సూచనలు జారీ చేశారు.

సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు సంజీవిని : ఎమ్మెల్సీ పెనుమత్స

విశాలాంధ్ర-నెల్లిమర్ల: సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకి సంజీవిని అని ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు పేర్కొన్నారు. నెల్లిమర్ల మండలం మొయిదలో అనారోగ్యంతో వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న వారి కుటుంబాలకు సిఎం సహాయనిధి నుంచి బుధవారం చెక్కులు పంపిణీ చేశారు. టెక్కలి గ్రామానికి చెందిన మొయిద స్వాతికి రూ.1 లక్ష, పూతికపేట గ్రామానికి చెం దిన శీల సత్యనా రాయణకి రూ.85 వేలు, జరజాపుపేటకు చెందిన ఆల్తి సీతమ్మ రూ. 1.30 లక్షలు చెక్కులు వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి అట్టాడ కృష్ణ, నాయకులు యడ్ల గోవింద పాల్గొన్నారు.

స్థాపితం : 1952
విశాలాంధ్ర
తెలుగు జాతీయ దినపత్రిక
విలేకరులు కావలెను
విజయనగరం మరియు పార్వతీపురం మన్యం జిల్లాలలో ఈ క్రింది మండలాల్లో కంట్రిబ్యూటర్లు కావలెను.
అర్హతలు : అభ్యర్థులు సమకాలీన అంశాలపై అవగాహన కలిగి ఉండడంతో పాటు కనీసం ఇంటర్ చదివి ఉండాలి.
విజయనగరం జిల్లాలో కావల్సిన ప్రాంతాలు :
బాడంగి, గజపతినగరం రూరల్, కొత్తవలస రూరల్ బొండపల్లి, విజయనగరం రూరల్/అర్బన్, విజయనగరం క్రైం, బొబ్బిలి రూరల్, రాజాం, రాజాం రూరల్, నెల్లిమర్ల రూరల్.
ఆసక్తిగల అభ్యర్థులు దిగువ నెంబర్‌కు సంప్రదించగలరు.
9618320716
పార్వతీపురం మన్యం జిల్లాలో కావల్సిన ప్రాంతాలు :
జియ్యమ్మవలస, సాలూరు టౌన్, వీరఘట్టం, భామిని బలిజపేట, పార్వతీపురం కలెక్టరేట్, పార్వతీపురం రూరల్
ఆసక్తిగల అభ్యర్థులు దిగువ నెంబర్‌కు సంప్రదించగలరు.
9441058743

పార్వతీపురం మన్యం

కరాసువలసలో ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం

విశాలాంధ్ర-సాలూరు రూరల్: మండలంలో కరాసువలస సచివాలయ పరిధిలో ఆంధ్ర ప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ముందుగా సచివాలయం లో వైకాపా ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత గ్రామంలో చేసిన అభివృద్ధి పనులు,అమలుచేసిన సంక్షేమ పథకాల సూచిక బోర్డ్ ను ఎంపిడిఓ గొలపల్లి పార్వతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సూచిక బోర్డ్ ను వైస్ ఎంపిపి రెడ్డి సురేష్ ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో మండల వైకాపా అధ్యక్షుడు సువ్వాడ భరత్ శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన వైస్ ఎంపిపి రెడ్డి.సురేష్ మాట్లాడుతూ పేదల జీవన ప్రమాణాలు మెరుగుపరిచడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రి గా వైస్ జగన్మోహన్ రెడ్డి అవసరం ఏమిటో విపులంగా వివరించారు. కార్యక్రమంలో ఆయనతో పాటు వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి దండి శ్రీనివాసరావు, వైకాపా నాయకులు నెమలిపిట్ట కళ్యాణ్,నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పణుకువలసలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం : ఎంపీపీ



విశాలాంధ్ర-పాచిపెంట: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాలుగున్నర ఏళ్ల పాలనలో ప్రజలకు చేసిన మంచి వారికి వివరంగా చెప్పాలనే ఉద్దేశంతోనే వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఎంపీపీ బద్నాన ప్రమీల అన్నారు. మండలం లోని పణుకువలస గ్రామ సచివాలయం పరిధిలో బుధవారం స్థానిక సర్పంచ్ చెల్లూరి సీతారాం అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా సచివాలయం పరిధిలో వివిధ లబ్ధిదారులకు అందించిన సంక్షేమ అభివృద్ధి పథకాలకు సంబంధించిన డిస్ప్లే బోర్డులను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కి జగన్ మోహన్ రెడ్డి చేసిన ప్రగతి గురించి, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు గురించి వివరంగా ప్రజలకు తెలియ జేశారు. అనంతరం సమీపంలో మండల పార్టీ అధ్య క్షులు గొట్టాపు ముత్యాల నాయుడు, జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి పాచిపెంట వీరంనాయుడు, వైస్ ఎంపీపీ కోరిపల్లి రవీంద్రనాథ్, ఎంపీటీసీలు తాడంగి సింహాచలం, దండి ఏడుకొండలు, కాదల అన్నపూర్ణ, మాదల సత్యవతి, డొనేరు లచ్చయ్య, తోకల లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

సీతానగరం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



విశాలాంధ్ర-సీతానగరం: సీతానగరం పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ బుదవారం తనిఖీ చేశారు. వార్షిక తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ కు విచ్చేసిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ కు స్థానిక పోలీస్ సిబ్బంది పోలీస్ గౌరవవందనంను అందజేయగా ఆయన స్వీకరించారు. సీఐ స్వామినాయుడు, ఎస్ఐ నీలకంఠంలు జిల్లా ఎస్పీకు పుష్ప గుచ్ఛెంలు అందజేసి స్వాగతం పలికారు.ఆనంతరం పోలీస్ స్టేషన్లో రికార్డులను,కేసులను, గతఏడాది క్రైమ్ పై సమీక్ష, రోడ్డు ప్రమాదాలు తదితర అంశాలపై ఆరాతీసారు. స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణపై తగుసూచనలు ఇచ్చారు. స్టేషన్ పరిధిలో ఎక్కువ రాష్ట్రీయరహదారి ఉండటంతో తరచూ రోడ్డుప్రమాదాలు జరగడంపై ఆరాతీసి ప్రమాదాల నివారణకు తగుచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండల కేంద్రంలో సువర్ణముఖి నదిపై ట్రాఫిక్ నిబంధనలపై కూడా తగు సూచనలు జారీచేశారు. రానున్న సాధారణ ఎన్నికల దృష్ట్యా గ్రామాల్లో పోలీసింగుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఆయనతో పాటు సర్కిల్ ఇన్స్పెక్టర్ స్వామినాయుడు, ఎస్ఐ నీలకంఠం పాల్గొన్నారు.

ఐదేళ్ల లోపు పిల్లల్ని యూవిన్ లో రిజిష్టర్ చేయించాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఐదేళ్ల లోపు వయసు గల పిల్లలందరినీ యూవిన్‌లో రిజిస్ట్రేషన్ చేయించాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి జగన్మోహన రావు అన్నారు. టీకా కార్యక్రమంలో వైద్యారోగ్యశాఖ నిర్దేశించిన ప్రస్తుత ఆధునికీకరణ విధానాలను ఏమేరకు అమలు చేస్తున్నారో పరిశీలనలో బాగంగా జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు, యుఎన్ డిపి ప్రాజెక్ట్ అధికారి బి.కమలాకర్‌తో కలసి జగన్నాథపురం పట్టణ ఆరోగ్య కేంద్రం, రెండవ వార్డులో టీకా కార్యక్రమాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. షెడ్యూల్ ప్రకారం టీకా అర్హులైన పిల్లలు,గర్భిణీ ల నమోదు వివరాలను రికార్డులో పరిశీలించారు. వ్యాక్సిన్ స్థితి,అత్యవసర మందులు,హబ్ కట్టర్ పనితీరు తనిఖీ చేశారు. కొత్తగా చేర్చిన యూవిన్ పోర్టల్ లో ఏ మేరకు టీకా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారో వాటి ఆన్లైన్ చేసిన విధానాన్ని పరిశీలించారు. ప్రణాళిక ప్రకారం వేసిన టీకా కార్యక్రమ కేంద్రాలను ముందురోజే యూవిన్ లో ఆన్లైన్ చేయాలన్నారు.ఈ యూవిన్ పద్ధతిలో సులభంగా టీకా నిర్వహణ వీలవుతుందని, అర్హులైన పిల్లలందరికీ సకాలంలో టీకా వేయబడినదా, ఎవరైనా డ్రాప్ ఔట్స్ ఉన్నారా త్వరగా గుర్తించవచ్చన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ధాక్షాయన్, ఏఎస్ఓ వీరబాబు,సూపర్ వైజర్ జయగౌడ్,ఏఎన్ఎమ్ నాగమణి, అంగన్వాడీ సిబ్బంది ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టిడిపి రావాల్సిందే..

టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ జగదీశ్వరి

విశాలాంధ్ర కొమరాడ: 2024 ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి జగదీశ్వరి అన్నారు. విక్రం పురం గ్రామంలో టిడిపి అరకు పార్లమెంట్ రైతు అధ్యక్షులు దేవకోటి వెంకట నాయుడు ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. సందర్భంగా ఇంటింటికి వెళ్లి టిడిపి అమలు చేస్తున్న మినీ మేనిఫెస్టోను వివరించారు. అనంతరం వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి నేటి వరకు జరిగిన మోసాన్ని అన్యాయాన్ని ప్రజలకు వివరించారు. ఇన్చార్జ్ జగదీశ్వరి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత కనీస అభివృద్ధి జరగకపోవడం చాలా దురదృష్ట కరమన్నారు. నియోజవర్గం లో ముఖ్యంగా కొమరాడ మండలంలో దీర్ఘకాల సమస్యగా ఉన్న వంతెనతో పాటు జంఝావతి వెనకాబడి పేద సమస్యలు తరతరాలుగా ఉన్నాయని అన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వంతెనతోపాటు జంజాయతి వెనుకబడి రిజర్వాయర్ పూర్తికి తన వంతు పూర్తిస్థాయిలో కృషిచేస్తానని తెలిపారు. తప్పుడు కేసులు బనాయించి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడును అక్రమంగా జైలుకు పంపించడం వైసిపి ప్రభుత్వానికి భవిష్యత్తులో ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ శేఖర్ పాత్రుడు నాయకులు కృష్ణబాబు, ఎన్. మధుసూదన్ రావు, పి. హరిప్రసాద్, తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే కళావతి



విశాలాంధ్ర-సీతంపేట: మండలంలోని పెద్దూరు గ్రామంలో నూతనంగా సుమారు రూ80 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, రైతుబరోస కేంద్రం, వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ లను ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ ఆర్థిక అంచనాల కమిటీ చైర్మన్, పాలకొండ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీతంపేట మండలంలో నూతనంగా నిర్మించిన పెద్దూరు గ్రామ సచివాలయ భవనం, రైతుబరోస కేంద్రం, వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక ఎస్టిమేట్ కమిటీ చైర్మన్ ప్రారంభించారు. గ్రామాలు సుభిక్షంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని అన్నారు. అభివృద్ధి ఫలాలు, పరిపాలనను పల్లెల్లో ప్రతి గడప దగ్గరికీ చేర్చాలనే లక్ష్యంతో దేశంలో ఏ రాష్ట్రంలోనూ జరగని విధంగా మన రాష్ట్రంలో గ్రామ సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టాం అన్నారు. ఈ కార్యక్ర మంలో భాగంగా శాసన సభ్యులు కళావతితో పాటు.. సీతంపేట మండల వైసీపీ అధ్యక్షురాలు సుమిత్ర, సీతంపేట ఎంపీపీ బిడ్డిక ఆదినారాయణ, వైస్ ఎంపీపీ కుండంగి సర స్వతి, జడ్పిటిసి ప్రతినిధి సవర రాము, పాలకొండ ఏఎంసీ చైర్మన్ హిమరక మోహన్ రావు, పెద్దూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ హిమరక ఆదిలక్ష్మి, పాత పనుకువలస గ్రామ సర్పంచ్ నిమ్మక విజయ కుమారి, పెదరామ సర్పంచ్ బిడ్డిక తిరుపతిరావు, శంబాం సర్పంచ్ నిమ్మక తిరుపతిరావు, కిండంగి సర్పంచ్ సవర కుర్మారావు, మండ సర్పంచ్ సవర గణేష్, ఎంపీటీసీ ప్రతినిధులు, సర్పంచ్ ప్రతినిధులు, పి ఆర్ ఈ ఇ జి రవి,శ్రీదేవి, దోనుబై సర్పంచ్ కూరంగి వెంకీ నాయుడు, దోనుబై ఎంపీటీసీ గేదెల కోటేశ్వరరావు, సీతంపేట 2 ఎంపీటీసీ సవర చంద్రశేఖర రావు, ఎంపీటీసీ నిమ్మక హరిప్రసాద్, డాఎఎ భాను ప్రతాప్, ఎంపీడీవో కె గీతాంజలి కె సత్యం, మండల అధికారులు, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

ఖడ్గవలస, నాగూరులో టీకా కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర -బెలగాం/గరుగుబిల్లి: టీకా కార్యక్రమంలో వైద్యారోగ్యశాఖ నిర్దేశించిన ప్రస్తుత ఆధునికీకరణ విధానాలను ఏమేరకు అమలు చేస్తున్నారో పరిశీలనలో బాగంగా జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు, యుఎన్ డిపి ప్రాజెక్ట్ అధికారి బి. కమలాకర్ తో కలసి గరుగుబిల్లి మండలం ఖడ్గవలస, నాగూరులో వైద్య సిబ్బంది నిర్వహించిన టీకా కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. షెడ్యూల్ ప్రకారం టీకా అర్హులైన పిల్లలు, గర్భిణీల నమోదు వివరాలను రికార్డులో పరిశీలించారు. వ్యాక్సిన్ స్థితి, అత్యవసర మందులు, హబ్ కట్టర్ పనితీరు తనిఖీ చేశారు. కొత్తగా చేర్చిన యూవిన్ పోర్టల్‌లో ఏ మేరకు టీకా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారో వాటి ఆన్లైన్ చేసిన విధానాన్ని పరిశీలించారు. ఈ యూవిన్ పద్ధతిలో సులభంగా టీకా నిర్వహణ వీలవుతుందని, అర్హులైన పిల్లలందరికీ సకాలంలో టీకా వేయబడినదా, ఎవరైనా డ్రాప్ ఔట్స్ ఉన్నారా త్వరగా గుర్తించవచ్చన్నారు. అదేవిధంగా పిల్లల టీకా వివరాలతో కూడిన ధ్రువ పత్రాన్ని (సర్టిఫికేట్) వారికి ఈ విధానంలో అందజేయవచ్చని అన్నారు. ఐదేళ్ళలోపు పిల్లలందరినీ యూవిన్ లో రిజిస్ట్రేషన్ త్వరగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ జయగౌడ్, వైద్య సిబ్బంది యశోద, సోములమ్మ, కుసుమ, దుర్గాభవాని, అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కాశీపట్నంలో ఆంధ్ర కి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం

విశాలాంధ్ర-మక్కువ : మండలం కాశీపట్నం గ్రామంలో ఆంధ్ర కి జగన్ ఎందుకు కావాలి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాలు గున్నరేళ్ల పాలనలో వివిధ సంక్షేమ పథకాలు ద్వారా లబ్ధిదారులకు అందించిన లబ్ధికి సంబం ధించి వివరాలను నమోదు చేసిన డిస్‌ప్లే బోర్డును ముందుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మక్కువ మండలం జడ్పీటీసీ మావుడి శ్రీనివాస్ నాయుడు మండల పార్టీ అధ్యక్షులు మావుడి రంగునాయుడు మాట్లాడారు. ఆంధ్ర కి జగన్ ఏ ఎందుకు కావాలి ఆంధ్రప్రదేశ్ కి జగన్ మోహన్ రెడ్డి చేసిన ప్రగతి గురించి, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు గురించి వివరంగా ప్రజలకు తెలియజేశారు. మంచి చేస్తున్న జగన్మోహన్ రెడ్డి మరొకసారి దీవించాలని ఆకాంక్షించారు. అనంతరం సమీపంలో పార్టీ జెండాను మావుడి సోదరులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రరావు నారాయణరావు అల్లు తిరుపతి రావు వైయస్సార్సీపి నాయకులు సచివాలయం కన్వీనర్లు ఎంపీడీఓ సూర్యనారాయణ తాసిల్దార్ సూర్యనారాయణ సచివాలయం సిబ్బంది వాలంటీర్లు గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా చదివితే పదిలో ఉత్తమ ఫలితాలు



విశాలాంధ్ర-కురుపాం: పదిలో ఉత్తమ ఫలితాలు సాదించేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా చదువు కోవాలనీ అందుకు అవసరమైన ఏర్పాటు చేయాలని ఐటిడిఎ ఎఎంఓ బి.శ్రీనివాస్ సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు మండలం లోని నీలకంఠాపురం లోగల గిరిజన సంక్షేమ బాలుర, బాలికల ఆశ్రమ పాఠశాలలను ఎఎంఓ బి.శ్రీనివాస్ పరిశీలించారు. ఈసందర్భంగా విద్యార్థులు తో మాట్లాడుతూ విద్యా ప్రమాణాలు , నోటు పుస్తకాలు పరిశీలించి, పఠనా సామర్థ్యాన్ని పరిశీలించారు. అనంతరం మెనూ పరిశీలించారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎ.గోవిందరావు, గిరిజారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన సంపద



విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా ఎం.ఆర్.నగరం జెడ్.పి.హైస్కూలులో బుధవారం జిల్లా గ్రంథాల య సంఘం ఆధ్వర్యంలో గ్రంథాలయ ఉత్సవాలు నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన హెచ్ఎం డి.విజయకుమార్ మాట్లా డుతూ గ్రంథా లయాలు విజ్ఞాన సంపదను సమకూర్చుతాయని, విద్యార్థులు పఠనాశక్తిని పెంపొందించు కోవాలని తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంఘ అధ్యక్షులు టి.శివకేశవరావు మాట్లాడుతూ ప్రతి పుస్తకం ఆయా రచయితల అనుభవాలు అన్నారు. కార్యక్రమంలో విద్యార్థులకు వ్యాసరచన, పద్యపఠనం వంటి అంశాలలో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేసారు. కార్యక్రమంలో పాఠశాల పి.డి. కె.తిరుపతిరావు, ఉపాధ్యాయులు కె.సుశీల, పిడి ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

33 పంచాయితీల్లో వేతనదారుల మస్తర్లు, రికార్డుల పరిశీలన

విశాలాంధ్ర-తెర్లాం: మండల కేంద్రంలో బుధవారం 2023 కు సంబందించి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ జిల్లా ఉన్నత అధికా రులు పాల్గొన్నారు. అనంతరం తెర్లాం 33 గ్రామ పంచాయితీ ల్లో ఉపాధి హామీ పనులు రికార్డ్ ల సమగ్ర దర్యాప్తు ను ఫీల్డ్ అసిస్టెంట్ లు, టెక్నికల్ అసిస్టెంట్ లు రికార్డులను వేతనదారులకు అటెండన్స్, మస్తర్లు వెయ్యడం, బిల్లుల చెల్లింపు ఎలా నిర్వహించారని పరిశీలించి ఫీల్డ్ అసిస్టెంట్ లు , టెక్నికల్ అసిస్టెంట్ లు ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పనులలో మొక్కల పెంపకం నందబలగ గ్రామంలో చిన్నపాటి అవాంతరాలు చోటు చేసుకున్నామని, 2022 లో మొక్కలు పాతి, గోతులు తీసి బిల్లులు చెల్లించి మళ్ళీ 2023 లో కూడా అదే మొక్కల పై మళ్ళీ మొక్కలు వేసినట్టు బిల్లులు చూపించారు అని అన్నారు గ్రామాల్లో సామాజిక తనిఖీ నిర్వహించిన ఆడిట్‌లో సిబ్బంది అధికారులకు తెలిపారు.33 పంచాయితీల్లో వేతనదారుల మచ్చుర్‌లు, రికార్డులు పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండలంలో ఏ పి ఓ సుశీల, టెక్నికల్ అసిస్టెంట్ లు, ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో పుస్తక ప్రదర్శన



విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట శాఖా గ్రంధాలయంలో 56వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. పలు పాఠశాలల నుండి విచ్చేసిన విద్యార్థులు గ్రంథాలయంలో లభ్యమయ్యే పుస్తకాలు, వాటి ఉపయోగాలు గురించి వివరించారు. జడ్.పి.హెచ్ తెలుగు టీచర్ మల్లేశ్వరరావు, మూలబోద్దవర స్కూల్ టీచర్ ఎస్.శ్రీదేవి, జడ్పీ గర్ల్స్ హై స్కూల్ టీచర్ గాడి అరుణ పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు.

వరిపంట పనుల్లో రైతులు నిమగ్నం

కొందరికి ఖేదం ఇంకొందరికి మిగిల్చిన పంట నష్టం
సుమారు 700 ఎకరాల్లో పూర్తిగా పోయిన వరిపంట
కరువు మండలంగా ప్రకటించాలని కోరుతున్న రైతులు

విశాలాంధ్ర-మెరకముడిదాం: మండలంలో గల 29 పంచాయతీల్లో రైతులు వారిపంట పనుల్లో నిమగ్నం అయివున్నారు. ఈ ఏడాది వరిపంటను 5,675 ఎకరాల్లో రైతులు సాగు చేయగా వర్షాభావం కారణం చేత సుమారు 700 ఎకరాలు వరకు పంటకు నష్టం వాటిల్లి నట్లు అధికారులు ప్రకటించారు. పంట నష్టం కొంతమంది రైతులుకు ఖేదం ఇంకొంతమంది రైతులుకు మోదం మిగల్చినట్లు అయ్యింది. దీంతో చాలా మంది రైతులుకు కనీసం పెట్టుబడ్లు కూడా రాణి పరిస్థితి ఏర్పడింది. పంట సరిగ్గా పండకపోయినా పొలాల్లో ఉంచలేక కల్లాలుకు తేలేక రైతులు శతమతమవుతున్నారు. అంతేకాకుండా ఒకేసారి రైతులు పంట కోయటంతో కూలీలుకు మంచి గిరాకి ఏర్పడింది. అధిక మొత్తంలో కూలీలుకు రైతులు వేతనాలు చెల్లించినా కూలీలు దొరకటం గగనమవుతుంది. దీంతో రైతులుకు తిప్పలు తప్పటం లేదు. ప్రస్తుతం రైతులు పరిస్థితి అగమ్యగొచరంగా మారింది. అందువలన ప్రభుత్వం స్పందించి మెరకముడిదాం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని పలువురు రైతులు కోరుతున్నారు.

ఉపాధ్యాయుడికి వికలాంగ పెన్షన్

సామాజిక తనిఖీ ప్రజా వేదికలో బట్టబయలు

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో బుధవారం మండల పరిషత్ ఆవరణలో జరిగిన సామాజిక తనిఖీ ప్రజా వేదిక ఇన్చార్జ్ ఎంపీడీవో నీలిమ ఆధ్వర్యంలో జరిగింది. ఈ ప్రజా వేదికలో చేపట్టిన ఆడిట్ నివేదికను ఎస్ఆర్‌పి అచ్యుతరావు చదివి వినిపించారు. మండలంలో 1168 పనులు కు గాను 16 కోట్ల 79 లక్షల 5 వేల 367 రూపాయలు పనులకు గాను ఆడిట్ కార్యక్రమం జరిగిందని తెలిపారు. ఈ ఆడిట్లో ఎనిమిది మంది వివిఎస్‌ఏ లు గ్రామాల్లో తనిఖీలు నిర్వహించారని తెలిపారు. ఇందులో నందబలగా గ్రామానికి చెందిన పెదిరెడ్ల రామారావు ఇటీవల డీఎస్సీలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా నియమితులయ్యారు. అయితే ఇతనికి వికలాంగు పెన్షన్ వస్తుంది. ఈమధ్య గ్రామాల్లో జరిగిన ఉపాధి పనులు తనిఖీలలో భాగంగా డిఆర్‌పిఎస్ కుమార్ బాబు గ్రామం తనిఖీలలో అటు ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తూ ప్రభుత్వం ఇచ్చిన వికలాంగు పెన్షన్ తీసుకోవడం గుర్తించడం జరిగిందని ఈ విషయం బుధవారం జరిగిన సామాజిక ప్రజా వేదికలో జిల్లా అధికారుల ముందు తెలిపారు. ఈ విషయంపై సంబంధిత సిబ్బంది ఉపాధ్యాయుడిగా నియమితులైనందున వికలాంగు పెన్షన్ తీసుకోకూడదని ఇది మోసపూరితమని వారు తెలిపారు. సామాజిక తనిఖీలలో గంగన్నపాడు, నందబలగా లో మస్తర్లలో వేలిముద్రలు లేకుండా పేమెంట్ ఇవ్వకూడదని అలాగే రెవెన్యూ ప్లాంటేషన్ లో మొక్కలు లేకుండా బిల్లులు చెల్లించారని గుర్తించారు. ఇలా మండలంలో పలు గ్రామాల్లో రెవెన్యూ ప్లాంటేషన్ గుర్తించారు. ఈ తనిఖీలు లో గోపాల వలస ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ రెవెన్యూ ప్లాంటేషన్ పై అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీడి శారదా దేవి, అంబుడ్ మాన్ అన్నపూర్ణమ్మ, ఏపీవో కే సుశీల, ఎస్ ఆర్ పి అచ్యుత రావు, డి ఆర్ పి లు, సంబంధిత అధికారులు పి ఆర్ ఏ ఈ రాజశేఖర్ పాల్గొన్నారు.

బాబుతోనే రాష్ట్రం బాగు

టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ

విశాలాంధ్ర-బొండపల్లి: రాబోవు 2024లో జరిగే ఎన్నికలలో ముఖ్యమంత్రి గా చంద్రబాబును ఎన్నికోవడం ద్వారానే రాష్ట్రం బాగు పడుతుందని టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ అన్నారు. బుధవారం మండల సముదాయం వద్ద వివిధ వర్గానికి చెందిన వారికి టిడిపి మినీ మేనిఫెస్టోపై కరపత్రాలు ద్వారా శివ రామకృష్ణ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ ప్రజల తో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాం లో అన్ని రంగాలు పూర్తిగా అదోగతిపాలు అయ్యాయని గుర్తు చేసారు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని ఆరో పించారు. నిత్యావసర సరుకులు ధరల పెరుగుదలను అదుపు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫ లమైందని విమర్శించారు. చంద్రబాబు అధికారంలోకి వస్తేనే అటు మహిళా రంగంతో పాటు ఇటు యువతా రైతాంగం కూడా అభివృద్ధి చెందుతారని ఆయన అన్నారు. మేనిఫెస్టో లో పొందుపరిచిన ప్రతి అంశం తప్పకుండా నేర్వేర్చుతామని ఆయన హామీ ఇచ్చారు. చంద్రబాబును ప్రజలందరూ మరలా ముఖ్యమంత్రి ని చేయాలని కరణం శివరామకృష్ణ కోరారు. కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశాలకు డుమ్మా కొట్టడం ఎంతవరకు సమంజసం?

విశాలాంధ్ర-పార్వతీపురం/గుమ్మలక్ష్మీపురం: గుమ్మలక్ష్మిపురం ప్రతిసారి నిర్వహిస్తున్న సర్వసభ్య సమావేశాలకు ఉన్నత అధికారులు హాజరు కావలసి ఉండగా కిందిస్థాయి సిబ్బంది ని పంపించి సమావేశాలకు డుమ్మా కొట్టడం ఎంతవరకు సమంజసమని ఎంపిపి కె.దీనమయ్య ప్రశ్నించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రస్తావనకు వచ్చిన విద్యుత్తు, ఆర్టీసీ శాఖల పనితీరు సరిగ్గాలేదని సభ్యులు సభ దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా ఎంపిపి జోక్యం చేసుకొని ఆర్టీసీ సేవలు ఏజెన్సీలో నామ మాత్రంగానే ఉన్నాయన్నారు. గతంలో లప్పటి, పి.ఆమిటి గ్రామాలకు బస్సులు నడిపే వారని అయితే సర్వీసు లేదని కారణంతో రద్దు చేయడంతో గిరిజనులు రాకపోకలకు ఇబ్బందిగా మారిందని అన్నారు. ఇదే సమస్యను ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన కనీసం స్పందించ లేదని మండిపడ్డారు. సర్వసభ్య సమావేశానికి డిఎం స్థాయి అధికారి రావలసి ఉండగా కిందిస్థాయి సిబ్బందిని పంపిస్తే సమస్యలు ఏ విధంగా పరిష్కారం అవుతాయని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్త శుద్ధితో పనిచేయాలని అన్నారు. ప్రజా పంపిణీ వ్యాన్ మరమ్మత్తులకు గురి కావడంతో మూడు నాలుగు నెలలుగా రావడం లేదని ఎంపిటిసి కద్రక మల్లేశ్వరరావు తెలిపారు. ఐదారు కిలోమీటర్ల దూరంలో ఉన్న దుమ్మంగి పంచాయతీ కేంద్రానికి వచ్చి బయోమెట్రిక్ వేసి నిత్యవసర సరుకులు తీసుకెళ్లాల్సి వస్తుందని తెలిపారు. వ్యవసాయం, విద్య, వైద్యం, సాగునీరు తాగునీరు తదితర శాఖలపై సమీక్ష జరిగింది. కార్యక్రమంలో ఎంపిపి దీనమయ్య, వైస్ ఎంపిపిలు నిమ్మకశేఖర్, రజక సంఘం డైరెక్టర్ గోరిసెట్టి గిరిబాబు,సర్పంచులు పాల్గొన్నారు.

70వ అఖిల భారత సహకార వారోత్సవాలను ప్రారంభించిన చైర్ పర్సన్ డా.భావన

విశాలాంధ్ర-విజయనగరం: భారతదేశ ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ, సుస్థిర అభివృద్ధి లక్ష్యసాధనలో సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని డిసిఎంఎస్ చైర్‌పర్సన్ డాక్టర్ అవనాపు భావన పేర్కొన్నారు. బుధవారం విజయనగరం డిసిఎంఎస్ ప్రధాన కార్యాలయ ఆవరణలో అఖిల భారత సహకార వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భావన గారు మాట్లాడుతూ వారోత్సవాల స్ఫూర్తితో డిసిఎంఎస్ ను మరింత ప్రగతి పథంలోకి పయనింప చేయడానికి కృషి చేస్తామన్నారు. వారోత్సవాల స్ఫూర్తికి అనుగుణంగా విజయనగరం డిసిఎంఎస్ లో రైతులకు విత్తనాలు, ఎరువుల పంపిణీ తదితర అనేక రకాల కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, సంఘ సభ్యుల సహకారంతో రైతులకు అన్ని విధాల సహకరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. రైతులకు ఉపయోగపడే విధంగా మరిన్ని సేవలు విస్తృతం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. సహకార సంఘాల అభివృద్ధిని ఆకాంక్షిస్తూ లాభాల బాటలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు(పీఏసీఎస్) అధ్యక్షులను ఈ సందర్భంగా సన్మానించారు. జిల్లా కోపరేటివ్ అధికారి రమేష్ గారు మాట్లాడుతూ డీసీఎంఎస్ పనితీరు ఎంతో బాగుందని, రాష్ట్రంలో లాభాల బాటలో పయనిస్తున్న డిసిఎంఎస్‌లలో విజయనగరం ఒకటి కావడం హర్షనీయమన్నారు. వారోత్సవాల కార్యక్రమాన్ని చైర్ పర్సన్ అవనాపు భావన గారు, డి.సి.ఓ రమేష్ గారు తదితరులు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ జెండా ను ఎగుర వేసారు. డీసీఎంఎస్ అభివృద్ధికి కారకులైన డైరెక్టర్లు సన్యాసినాయుడు, బంగారునాయుడు, శ్రీకాంత్ తదితరులను సన్మా నించారు. ఈ కార్యక్రమంలో డి.సి.ఏ.ఓ అప్పలనాయుడు, వైఎస్ఆర్సీపీ యూత్ వింగ్ జోనల్ ఇంఛార్జి అవనాపు విక్రమ్ గారు, చీపురుపల్లి వైసీపీ మండల అధ్యక్షులు ఇప్పిలి అనంత్ గారు, డిసిఎంఎస్ బ్రాంచ్ మేనేజర్ సాయికుమార్, డిసిఎంఎస్ సిబ్బంది రమేష్, సూరప్పుడు తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు ఇచ్చేది లేదు-మురుగు నీరు పాయేది లేదు ...!

దోమలబారిన పడుతున్న గ్రామస్తులు
కాలువలు ఉన్నచోటే కాలువల నిర్మాణం
డ్రైనేజీ కాలువలు నిర్మాణంలో చేతివాటం
గడపగడప నిధులు దుర్వినియోగం
చోద్యంచూస్తున్న అధికారులు

మురుగునీరు నిల్వను పరిశీలిస్తున్న అధికారులు

1) ఆక్రమణకు గురైన పాత డ్రైనేజీ కాలువ
2)ఎస్సీ కాలనీలో దిష్టిబొమ్మలా కొలాయి దిమ్మలు

విశాలాంధ్ర-వేపాడ: ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి పనులకు మంజూరు చేసిన నిధులు సక్రమమైన రీతిలో వినియోగిస్తే, గ్రామాలు సుందరీకరణగా తీర్చిదిద్దడంతోపాటు గ్రామాలు అభివృద్ధి చెందుతాయి. పాలకులు ప్రభుత్వ నిధులను అనాలోచిత విధానాలతో స్వలాభిపేక్షతో స్వార్థ పూరితమైన వివక్షత చూపి ప్రభుత్వ నిధులు వారి సొంత నిధులుగా భావించి పనులు చేయిస్తే గ్రామాల అభివృద్ధి అంతే మరి. కాగా పాలకుల అనాలోచిత విధానాలకు తలొగ్గి ప్రభుత్వా నిధులను నిర్వీరియంగా ఖర్చుచేసినా పట్టించుకోని అధికారుల తీరుతో గ్రామాల అభివృద్ధి కుంటిపడక తప్పదని చెప్పవచ్చు. మండలంలోని వావిలపాడు గ్రామంలో తాగునీటితో పాటు గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారై అభివృద్ధి కుంటి పడిందనడంలో సందేహం లేదు. అయితే పాలకుల వివక్షత కారణంగా గత రెండేళ్లుగా దిగువ వీధికి బీసీ కాలనీకి కొళాయిల నీరు సక్రమంగా అందడం లేదు.అలాగే ఎస్సీ కాలనీకి డైరెక్ట్ పంపింగ్ నీరు అందిం చేందుకు బోరుబావి మోటార్ బిగించి కొళాయి దిమ్మల నిర్మించినప్పటికీ నేటికీ డైరెక్ట్ పంపింగ్ ద్వారా ఎస్సీలకు నీరు అందించిన దాఖలాలు లేవు.దీంతో గ్రామంలో తాగునీటికి అవస్థలు పడుతున్నారు. గ్రామంలో సుమారు 600 పైగా ఇల్లులు ఉండగా ఆర్ అండ్ బి రహదారి నుండి స్థానిక గొల్లపేట మీదుగా హై స్కూల్ వరకు గల ప్రధాన వీధికి ఆనుకొని 18 సీసీ లింకు రోడ్లు, వాటికి అనుకొని గ్రామం మధ్యలో మరో 18 సీ.సీ లింకు రోడ్లను గత ప్రభుత్వాల హయాంలో అప్పటి పంచాయతీ పాలకులతో పాటు ప్రస్తుత పంచాయతీ పాలకులు సీసీ రోడ్లు నిర్మించారు.అయితే గ్రామంలో 80 శాతం వరకు ఇళ్లల్లో గల వాడుక నీరుతో పాటు వర్షాలు కురిసే సమయంలో వర్షపు నీరు లింక్ రోడ్ల ద్వారా ప్రధాన వీధికి చేరి గ్రామానికి ఆనుకొని ఉన్న ప్రభుత్వ బంధలోకి పోయేది. గత పాలకుల హాయంలో ప్రధాన వీధికి ఒక ప్రక్క డ్రైనేజీ కాలువ దిగువ బంద వరకు నిర్మించగా ప్రస్తుత పాలకులు హాయంలో ఎస్సీ కాలనీలో గల రెండు లింకు రోడ్లకు, సాలిపేటలో గల వీధికి డ్రైనేజీ కాలు నిర్మించి చేతులు దులుపుకున్నారు. దీంతో గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక గ్రామంలోని గొల్లపేట, యాతపేట, క్రింద వీధి, బీసీ కాలనీ, తదితర వీధిలో గల మురుగునీరు ఎక్కడ కక్కడ నిలువ ఉండిపోవడంతో దోమలు, ఈగలు, విపరీతంగా పెరిగి నరక యాతన చూపిస్తున్నాయి. కాగా స్థానిక ఎమ్మెల్యే కోటాలో విడుదలైన గడపగడప నిధులతో పాలకుల స్వార్థపూరిత విధానాలతో ఆ నిధులను దుర్వినియోగం చేస్తూ డ్రైనేజీ కాలువ నిర్మించిన పక్కనే మరో డ్రైనేజీ కాలువ నిర్మించారే తప్ప కాలువలు లేనిచోట డ్రైనేజీ చేపట్టకపోవడంలో వారి అంతర్యమేమిటో గ్రామ స్తులకు అర్థం కాలేదు.అలాగే గ్రామంలో త్రాగునీరు,డ్రైనేజీ వ్యవస్థలపై కలెక్టర్ స్పందనలో జగనన్నకు చెబుదాంలో ఫిర్యాదు చేయగా స్పందించిన ఆర్డబ్ల్యూఎస్ అధికారులు తాగునీరు డ్రైనేజీ వ్యవస్థపై పరిశీలన జరిపిన అధికారులు రెండు మూడు రోజుల్లో సమస్య పరిష్కరించి త్రాగనీరు అందిస్తామని, అలాగే డ్రైనేజీ వ్యవస్థపై ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపిన అధికారులు నేటికీ ఆ సమస్యలపై స్పందించకపోవడంతో గ్రామస్తులు తాగునీటికి ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగునీటి సమస్యపై అలాగే డ్రైనేజీ వ్యవస్థపై దృష్టి సారించి నిధులు దుర్వినియోగంపై చర్యలు తీసుకోకుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లే యోచనలో ఉన్నట్టు గ్రామస్తులు చేబుతున్నారు.

మహిళల పక్షపాతిగా నిలిచిన ఏకైక సీఎం జగన్

వైసీపీ మండల కన్వీనర్ గొర్లె రవికుమార్

విశాలాంధ్ర-జామి : రాష్ట్రంలో మహిళల పక్షపాతిగా మహిళల సంక్షేమానికి పూర్తిస్థాయిలో కృషిచేసిన ఏకైక సీఎంగా జగన్మోహన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని మండల వైసీపీ కన్వీనర్ గొర్లె రవికుమార్ అన్నారు. బుధవారం మండలంలోని భీమసింగి గ్రామంలో డిసిసిబి డైరెక్టర్ పాంద్రంగి సంజీవి, గ్రామ సర్పంచ్ జొన్నాడ వెంకటలక్ష్మిల ఆధ్వర్యంలో 'ఏపీకి జగన్ సీఎం ఎందుకు కావాలి' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక సచివాలయంలో నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మండల కన్వీనర్ గొర్లె రవికుమార్ తో పాటు జడ్పిటిసి గొర్లె సరయు, ఎంపీపీ ఎస్. అరుణ తదితరులు హాజరయ్యారు. ముందుగా ఆంధ్రప్రదేశ్ కు గత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని, జగన్ చేసిన అభివృద్ధిని వివరించారు. ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసి మహిళల కష్టాలను తీర్చారని తెలిపారు. రైతు భరోసా ద్వారా రైతులకు ఆర్థిక అండను చేకూర్చారన్నారు. ఈ సందర్భంగా సచివాలయంలో ఏర్పాటు చేసిన అభివృద్ధి పథకాల బోర్డును ఆవిష్కరించారు. సమావేశం అనం తరం స్థానిక బస్టాండ్ లో ఏర్పాటుచేసిన పార్టీ జెండాను మండల వైసీపీ కన్వీనర్ రవికుమార్ చేతుల మీదగా ఆవిష్కరించారు. అనంతరం సాయంత్రం గ్రామంలోని వివిధ కులాల పెద్దలతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలపై చర్చలు జరిపారు. అలాగే రాత్రి డిసిసిబి డైరెక్టర్ పాండురంగ సంజీవి ఇంట్లో పల్లెనిద్ర చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్ చలుమూరి సత్యారావు, వైస్ ఎంపీపీ గేదెల వెంకటరావు, ఎన్నింటి శేషు ,సర్పంచులు కిలారి సూర్యారావు, పిన్నింటి రవికుమార్, జె నూరిదేముడు, సంతోష్, ఎంపీటీసీలు పొడిపిరెడ్డి ఏర్నాయుడు, కంది నరసింహారావు, మండల జెసిఎస్ చైర్మన్ సిరెడ్డి చంద్రు నాయుడు, మండల ఆహార సలహా సంఘం చైర్మన్ గేదెల వెంకటరమణ, సీనియర్ నాయకులు ఫణిరాజు,భీమసింగి సచివాలయ కన్వీనర్ మజ్జి హరికృష్ణ, స్థానిక నాయకులు సారిక గౌరీ పాల్గొన్నారు.

డిసెంబరు 2, 3 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు

విశాలాంధ్ర-పార్వతీపురంటౌన్: డిశంబరు 2,3 తేదీలలో నిర్వహించే ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని అందరూ వినియోగించుకొనేలా తెలియజేయాలని జాయింటు కలెక్టరు ఆర్. గోవిందరావు రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముసాయిదా ఓటరు జాబితా ప్రకారం జిల్లాలో మొత్తం 770525 మంది ఓటర్లు ఉన్నారని, వారిలో పురుషులు 376220, స్త్రీలు 394240, థర్డ్ జెండర్ 65 మంది ఉన్నారని తెలిపారు. ఏప్రిల్ 15వ తేది నుండి ఇప్పటివరకు 18504 మందిని ఓటరు జాబితాలో చేర్చడం, 21431 తొలగింపులు చేయగా, 74799 సవరణలు చేయడం జరిగిందని తెలిపారు. క్లైములు, అభ్యంతరాలను డిసెంబరు 9 వరకు స్వీకరించడం జరుగుతుందన్నారు. డిసెంబరు 26 నాటికి వాటిని పరిష్కరించడం జరుగుతుందని, 2024 జనవరి 5న తుది జాబితా ప్రచురణ సిద్ధం అవుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం రోజుల్లో పోలింగ్ కేంద్రాలు వద్ద బూత్ స్థాయి అధికారులు ఉంటారని పేర్కొన్నారు. బూత్ స్థాయి అధికారులు వద్ద ఫారం - 6, ఫారం - 7, ఫారం - 8 అందుబాటులో ఉంటాయని ఆయన చెప్పారు. ఒకేసారి పెద్ద ఎత్తున ఓటరు నమోదు దరఖాస్తులు స్వీకరించడం జరగదని స్పష్టం చేశారు. 37 బియులు, 17 సియులు, 49 వివిపాట్లను సాంకేతిక లోపాలు గుర్తించిన కారణంగా బి.ఇ.ఎల్. బెంగుళూరుకు తిప్పిపంపడం జరుగుతుందని తెలిపారు. ఎలక్ట్రానిక్ ఓటింగు మిషన్లపై ప్రజలకు అవగాహన కొరకు ప్రత్యే కంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో ప్రజలను పాల్గొనేలా ప్రోత్సహించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జే.వెంకటరావు మాట్లాడుతూ శుద్ధమైన ఓటరు జాబితా తయారీకి ముసాయిదా ఓటరు జాబితాలో గల అభ్యంతరాలను తెలియజేయాలని,అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా చేర్చాలని, చనిపోయిన, శాశ్వతంగావలసపోయిన, పెళ్లయిన, అనర్హులైన వారి పేర్లను తొలగింపులను ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.టిడిపి ప్రతినిధి జి. వెంకటనాయుడు, బిజెపి ప్రతినిధి పి.అప్పారావు, లోక్ సత్తా ప్రతినిధి ఎ.ప్రభాకరరావు, , ఆప్ పార్టీ ప్రతినిధి పి.రవికుమార్, వైసిపి పార్టీ ప్రతినిధి ఎస్.ఉమామహేశ్వరరావు, జనసేన ప్రతినిధి శీనివాసరావు పాల్గొన్నారు.

శృంగవరపుకోట నియోజకవర్గంలో టీడీపీ-జనసేన ఆత్మీయ కలయిక

విశాలాంధ్ర-శృంగవరపుకోట: శృంగవరపుకోట నియోజకవర్గ జనసేన సమన్వయ కర్తగా నియమితులైన వబ్బిన సత్యనారాయణకి తెలుగుదేశం, జనసేన నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్.కోటలోని ఆర్కే ఫంక్షన్ హాల్లో వబ్బిన సత్యనారాయణకి బుధవారం సాయంత్రం ఆత్మీయ అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ ఆత్మీయ కలయికకి ముఖ్య అతిథులుగా విజయనగరం టీడీపీ-జనసేన కో-ఆర్డినేటర్ లోకం మాధవి, ఎస్.కోట టీడీపీ ఇంచార్జ్ కె.లలిత కుమారి, ఎస్.కోట జనసేన ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ, 5 మండలాల టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కేజీబీవీ కాలేజీ నుండి కాల్వలలో పూడుకుపోయిన మట్టి, వ్యర్థాలు తొలగింపు

విశాలాంధ్ర-వంగర : మండల కేంద్రం వంగర కేజీబీవీ కాలేజీకి సంబంధించిన వ్యర్థ మురుగు నీరు పోయేందుకు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని తెలిసింది.దీంతో గత కొన్ని నెలలుగా ఆ కాలేజీకి సంబంధించి వ్యర్థంగా పోవలసిన మురుగు నీరు బయటకు వెళ్లేందుకు మార్గం లేకపోవటం,కాల్వ పూర్తిగా పూడుకు పోవటంవల్ల ఆ కాలేజీ విద్యార్థులు, స్కూల్ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. దీంతో కాలేజీ వారో, ప్రభుత్వం నిధులు వెచ్చించిందో నన్నది పక్కన పెడితే,ప్రస్తుతం కేజీబీవీ కాలేజీ లోపల పూడుకు పోయిన కాల్వ లోని మట్టిని పూర్తిగా తొలగించారు. మట్టిని తొలగించిన అనంతరం నీరు బయటకు పోయే మార్గం కొంత మంది ఆక్రమించి మూసివేసినట్లు తెలిసింది. అంతేకాక వ్యర్థంగా పోవలసిన నీరు కోసం కేజీబీవీ కాలేజీ బయట పెద్ద ఇంకుడు గుంతను ఏర్పాటు చేశారు.ఈ ఇంకుడు గుమ్మి ఏర్పాటు చేయటం తో కాలేజీ విద్యార్థులు 320 మంది స్నానాలు, తదితర నీరు కాల్వ ద్వారా ఇంకుడు గుంతలోకి పోయి ఇంకిపోతుండటం కనిపించింది.దీంతో కొంత వరకూ మురుగుఇబ్బంది తప్పింద నిచెప్పాలి.అయతే ఇది శాశ్విత పని కానందున సంభందిత అధికారులు కల్పించుకొని శాశ్వితంగా వ్యర్థమురుగు నీరు బయటకు పోయే మార్గాన్ని ఏర్పాటు కు అవసరమైన చర్యలు చేపట్టవలసిన అవసరం ఉంది.

బైక్ ఢీకొని వ్యక్తికి గాయాలు



విశాలాంధ్ర-బెలగాం : మోటార్ సైకిల్ కారు ఢీకొని వ్యక్తికి గాయాలైన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొమరాడ మండలం మాదలింగి గ్రామానికి చెందిన రాగాల క్రిష్ణమూర్తి తన భార్య లక్ష్మిని తీసుకుని మోటార్ సైకిల్ పై పార్వతీపురం వస్తుండగా తోటపల్లి వెంకటేశ్వర స్వామి దేవాలయం దాటిన తరువాత కర్రల మిల్లు సమీపంలో ఎదురుగా వస్తున్న కారు ఢీ కొట్టింది. ఈసంఘటనలో క్రిష్ణమూర్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఆటోలో క్రిష్ణమూర్తి బార్య లక్ష్మి పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తీసుకుని రాగా వైద్యులు చికిత్స అందించారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు.

క్యాంపస్ ప్లేస్‌మెంట్లో సత్తాచాటిన జెఎన్‌టియు జివి విద్యార్థులు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: స్థానిక జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం గురజాడ విజయనగరం కళాశాలలోని విద్యార్థులు బహుళ జాతి సంస్థల్లో ఉన్నతమైన కొలువులు సాధించారు. 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి తాజాగా జెఎన్టియు జీవి క్యాంపస్లో జరిగిన ఇంటర్వ్యూలో అత్యధికంగా 27 మంది విద్యార్థులు మంచి వేతనంతో కొలువులు పొందారు. బహుళజాతి సంస్థల్లో ఒకటైన ఎల్ ఎన్ టి సంస్థ జరిపిన ఇంటర్వ్యూలో అధికంగా 26 మంది (మెకానికల్ ఇంజనీరింగ్ నుండి 22 మంది మరియు సివిల్ ఇంజనీరింగ్ నుండి 4 విద్యార్థులు) 6.25లక్షల వార్షిక వేతనంతోనూ మోసిప్ టెక్నాలజీస్ అనే సంస్థలో ఒక వ్యక్తి ఈ సి ఈ డిపార్ట్మెంట్లో 6లక్షల వార్షిక వేతనంతో మొత్తంగా 27 మంది ఉద్యోగ అవకాశాలు దక్కించుకున్నారు. కొలువుల పొందిన విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ మా విజయానికి తోడ్పాటు అందించినటువంటి కళాశాల యాజమాన్యానికి బోధన సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జెఎన్టియు జీవి వైస్-చాన్సులర్ ప్రొఫెసర్ కె వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ముందుగా ఎంపికైన విద్యార్థులకు అభినందిస్తూ భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన స్థానాలును చేరుకొని మంచి ప్యాకేజీతో స్థిరపడాలని సూచనలు చేశారు. అలగే యూనివర్సిటీలో ప్లేస్మెంట్ కి సంబంధించి, ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం నుంచే క్యాంపస్ సెలక్షన్ కు అవసరమయ్యే విధంగా గేటు కొట్టేందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొంది స్తున్నాము. కొన్ని సాఫ్ట్వేర్ కంపెనీలతో ఒప్పందాలు చేసుకొని వారికి అవసరమయ్యే విధంగా విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నాం. ఉద్యోగాలు ఎంపికలో నూతనమైన మార్పులు రావడం వల్ల పోటీ తత్వం పెరిగింది అందువల్ల మార్పులు మార్పులకు అనుగుణంగ అవసరమైన ప్రోగ్రామింగ్ లాంగ్వేజెస్ కోడింగులపై పట్టు సాధించేందుకు మరింత సాధన చేయిస్తున్నాం. క్యాంపస్లో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణతో పాటు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి వాటిలో మెలకువలు సూచిస్తున్నాము. సాఫ్ట్వేర్ తో పాటు కోర్ కంపెనీలలో ఉద్యోగం పొందే విధంగా శిక్షణ ఇస్తున్నాము . అని జేఎన్టీయూ జీవి వైస్ ఛాన్సలర్ ప్రొసర్ కె వెంకటసుబ్బయ్య తెలియజేశారు. కార్యక్రమంలో జెఎన్టియు జీవి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జయసుమ, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. శ్రీకుమార్ వైస్ ప్రిన్సిపాల్ ఆర్.గురునాథ్, ట్రైనింగ్ & ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ టి ఎస్ ఎన్ మూర్తి నీలిమాదేవి, సివిల్ ఇంజనీరింగ్ . శ్రీనివాస ప్రసాద్, నలిని పాల్గొన్నారు.

పుట్టినరోజున పది మొక్కలు నాటుదాం...

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ధర్మవరం గ్రామంలోని జంగాల పేటలో పుట్టిన రోజున పది మొక్కలు నాటే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. సిమ్ డైరెక్టర్ వై.విజయలక్ష్మి పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో జియో వ్యవస్థాపకుడు బి.రామకృష్ణ మాట్లాడుతూ శుభకార్యాల్లో మొక్కలు నాటడం మన భారతీయ సాంప్రదాయం అన్నారు. పుట్టిన రోజున పది మొక్కలు నాటుదాం, పర్యావరణాన్ని రక్షిద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది బి.శివ శేఖర్ బాబు, స్వర్ణ దంపతులు, టి.రమ, బి.హృషీకేశ్, బి.లాస్యశ్రీ పాల్గొన్నారు. మామిడి, తదితర ఉద్యానవన మొక్కలు నాటారు.

ఓట్లు పరిశీలిస్తున్న టిడిపి నేత శివరామకృష్ణ

విశాలాంధ్ర-గజపతినగరం : గజపతినగరంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ నాయకులతో కలిసి ఓటు పరిశీలన కార్యక్రమం చేపట్టారు ప్రజాస్వామ్యం పరిరక్షణకు ఓటు ఎంతో కీలకమైనదని మార్పులు చేర్పులకు సమయం ఉండడంతో అర్హులకు ఓటు హక్కు కల్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలో లెంక చిన్నమనాయుడు వినోద్ పిన్నింటి లక్ష్మీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వావిలపాడులో భారీగా కార్తీక అన్నసమారాధన

విశాలాంధ్ర-వేపాడ: కార్తీక మాస ప్రారంభాన్ని పురస్కరించుకొని మండలంలోని వావిలపాడు గ్రామంలో గ్రామానికి చెందిన పోలుపర్తి గోపి యర్రయ్యమ్మ దంపతుల సారథ్యంలో బుధవారం భారీ కార్తీక సమారాధన జరిగింది.వనభోజనాలకు ముందు అయ్యప్ప స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అయ్యప్ప స్వాములకు ప్రత్యేక భోజనవసతి కల్పించారు. అనంతరం గ్రామంలోని వేలాదిమంది భక్తులు తరలివచ్చి అన్నప్రసాదాలను స్వీకరించారు.ఈ అన్నసమారాధన నిర్వహణలో గ్రామ పెద్దలు, గ్రామంలోని యువకులు పాల్గొని సహకరించారు.

పలు గ్రామాల్లో ముమ్మరంగా బాబుష్యూరిటీ -భవిష్యత్తు గ్యారంటీ ...

విశాలాంధ్ర-సీతానగరం: టీడీపి నియోజక వర్గఇంచార్జి బోనెల విజయ్ చంద్ర అదేశాలు, సూచనలు, సలహాల మేరకు మండ లంలోని పలుగ్రామాల్లో బాబు ష్యూరిటీ-భవిషత్ గ్యారంటీ కార్యక్రమం ముమ్మరంగా జరుగుతున్నట్లు పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు కొల్లి తిరుపతిరావు, రౌతు వేణులు తెలిపారు. దీనిలో భాగంగా బూత్ నెం-163, 164, 165, 155ల యూనిట్ ఇంచార్జి ఏగిరెడ్డి. భాస్కరరావు నాయుడుకు సర్టిఫికేట్స్ అందించి పనిప్రారంభించవలసినదిగా క్లస్టర్ ఇంచార్జి కొట్నాన రామకృష్ణం నాయుడు కోరారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

సీతంపేటలో సీసీ కాలువ పనులకు ఎమ్మెల్యే కడుబండి శంఖుస్థాపన పూజలు



విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట పట్టణ శివారు సీతంపేటలో రూ.20లక్షల ఉపాధి హామీ పథకం నిధులతో సీసీ డ్రైన్ పనులకు ఎమ్మెల్యే కడు బండి శ్రీనివాసరావు శంఖుస్థాపన పూజలు చేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే కడుబండి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి పనులు జరుగుతు న్నాయని, అలాగే నియోజకవర్గ పరిధిలో రూ.1260కోట్లు ప్రజల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందని, ఇందులో సీతంపేట ప్రజలకు రూ.15కోట్లు డీబీటీ, మరో రూ.5కోట్లు నాన్ డీబీటీ నిధులు అందాయని వెల్లడించారు. సచివాలయం పరిధిలో నాయకులు ఐకమత్యంగా పనిచేసి రానున్న ఎన్నికల్లో పార్టీకి విజయం చేకూర్చాలని పిలుపునిచ్చారు. అనంతరం వై ఏపీ నీడ్స్ కార్యక్రమంలో భాగంగా జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, రాష్ట్ర ఫోక్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, మండల పార్టీ అధ్యక్షుడు మోపాడ కుమార్, వార్డు సభ్యులు చింతల సత్యవతి, వేమలి సావిత్రి, ఎంపీటీసీ లక్ష్మీ, పోతనాపల్లి సర్పంచ్ కె.వెంకటరావు, తలారి సర్పంచ్ రంది అనంత్, సీతంపేట పెద్దలు డాన్ రమణ, వై.రాంబాబు, వై.ఈశ్వరరావు, వేమలి జగదీష్, సన్యాసప్పుడు పాల్గొన్నారు.

సంక్షేమ పాలన వైఎస్ జగన్మోహన్ రెడ్డికే సాధ్యం

ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు



విశాలాంధ్ర-నెల్లిమర్ల: సంక్షేమ పాలన వైఎస్ జగన్మోహన్ రెడ్డికే సాధ్యమని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పల నాయుడు అన్నారు. నెల్లిమర్ల మండలం ఒమ్మిలో బుధవారం నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ తో కలిసి పాల్గొన్నారు. ఎమ్మెల్యే బడ్డుకొండ ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల కోసం వివరించారు. సంక్షేమ పథకాలు అమలుకావాలన్నా, నవరత్నాలు మీ ఇంటికి చేరాలంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. కులమతాలు పార్టీలకు అతీతంగా నేడు సంక్షేమ పథకాలు అందిస్తే టిడిపి హయాంలో జన్మభూమి కమిటీలు సిఫార్సు చేసిన వారికే పథకాలు అందేవని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్పీటీసీ గదల సన్యాసినాయుడు, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములు నాయుడు, వైస్ ఎంపీపీ సారిక వైకుంఠం, నాయకులు అంబళ్ల అప్పలనాయుడు పాల్గొన్నారు.

ఏఎంసీ డైరెక్టరులుగా పద్మావతీ, శ్రీదేవి

విశాలాంధ్ర - సీతానగరం : పార్వతీపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులుగా సీతానగరం మండలం లోని వెంకటాపురం, బక్కుపేట గ్రామాలకు చెందిన బుడితి. పద్మావతి ముకుంద, బక్కు. శ్రీదేవి సూర్య నారాయణలు బుదవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఏఎంసిలో తమకు డైరెక్టరులుగా అవకాశం ఇవ్వడంతో వారు ఎమ్మెల్యే జోగారావుకు, జిల్లా మంత్రులకు, పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. ఇద్దరు డైరెక్టర్లను ఎంపిపి బలగ రవణమ్మశ్రీరాములు నాయుడు, జెడ్పీటీసీ బాబ్జి, మండలపార్టీ అధ్యక్షుడు బొంగు చిట్టిరాజుతో పాటు మండలంలోని నాయకులు, కామన్న దొరవలస, బక్కుపేట గ్రామాలనాయకులు, ప్రజలు అభినందనలు తెలిపారు.

ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుక

విశాలాంధ్ర - కురుపాం : భారతీయ ఆదిమ జాతుల స్వాతంత్ర్య పోరాట యోధుడు గిరిజన జానపద నాయు కుడు బిర్సా ముండా 149వ జయంతి వేడుకను ఏ.పి గిరిజ నాభ్యుదయ సంఘం ఆద్వర్యంలో కురు పాంలో ఘనంగా నిర్వహించారు. బిర్సా ముండా అతి చిన్న వయసులోనే బ్రిటిష్ సామ్రాజ్యం పై గిరిజనుల సాగు చేసిన భూమి కోసం భుక్తి కోసం వన్నుల కోసం అలుపెరగని పోరాటం చేసిన అతి చిన్న వయస్సులోనే మర ణించిన గిరిజన నాయకుడని పేర్కొన్నారు. అనంతరం ఆయన జయంతి సందర్భంగా సామాజిక ఆరోగ్య కేంద్ర ఉన్న రోగులకు పార్వతీపురం మన్యం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.జగన్నాథరావు చేతులు మీదగా పళ్లు రొట్టె పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో అద్యక్షుడు ఆరిక చంద్రశేఖర్, నాయకులు యస్.మాణికేశ్వర రావు, వి.సింహాచలం, పి.పత్తి, టి.తోంటయ్య తదితరులు పాల్గొన్నారు .

కేఎల్‌పురంలో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : నగరంలోని కేఎల్ పురం యూత్ హాస్టల్ నుంచి ప్రారంభమైన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో కోలగట్ల తమ్మన్న శెట్టి పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు వివరాలతో కూడిన బుక్లెట్లను అందజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చొరవ చూపాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పథకాలు ఏమేరకు అందుతున్నాయో, ప్రజల స్పందన తెలుసుకునేందుకు చక్కటి వేదికగా నిలుస్తున్నాయని ఆయన అన్నారు. ప్రతిచోట ప్రభుత్వానికి అనుకూలంగా ప్రజా స్పందన అనూహ్యంగా లభిస్తుందన్నారు. ప్రతి ఇంటికి పథకాల పంట రూపంలో సంక్షేమ కార్యక్రమాలు సాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తాళ్లపూడి సంతోషి కుమారి, వైసిపి నాయకులు తాళ్లపూడి పండు పాల్గొన్నారు.

పేదలకు పూర్తిస్థాయిలో మేలు జరగాలంటే వైసీపీని గెలిపించుకోవాలి

ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : పేదలకు పూర్తి స్థాయిలో మేలు జరగాలంటే వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని మనం మళ్లీ గెలిపించుకోవాలని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు పిలుపునిచ్చారు సి.ఎం. జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని ధృడమైన సంకల్పముతో తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామి సన్నిధికి ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు పాదయాత్ర చేస్తున్న సంగతి పాఠకులకు విదితమే. బుధవారం 8వ రోజు ఉదయం 06:45కు నర్సీపట్నం అడ్డురోడ్డు వద్ద నుండి ఎమ్మెల్సీ రఘురాజు, వెంట ఉన్న 26మంది నాయకులు బయలుదేరారు. నక్కపల్లి మండలం ఉద్దండపురం వరకు, మధ్యాహ్న భోజన విరామం అనంతరం బయలుదేరి పాయకరావుపేట జిల్లా పరిషత్ అతిథి గృహం వరకు పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రఘు రాజు మాట్లాడుతూ టీడీపీ హయాంలో సంక్షేమ పథకాలు దక్కడం కోసం జన్మభూమి కమిటీలు చుట్టూ కాళ్ళరిగేలా తిరిగేవారని, అవినీతి రాజ్యమేలేదని విమర్శించారు. జగనన్న సారధ్యంలో పేదలు, అర్హులకు రూ.2.35 లక్షల కోట్లు చిన్నపాటి అవినీతికి ఆస్కారం లేకుండా నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు జమ చేశారని గుర్తు చేశారు. మళ్లీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గెలిపించాలని, అప్పుడే పూర్తి స్థాయిలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్సీ రఘురాజు ఆకాంక్షించారు.

- ఎమ్మెల్సీ రఘురాజుని సన్మానించిన రాష్ట్ర గిరిజనశాఖ మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు..

రాష్ట్ర గిరిజన శాఖ మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్సీ రఘురాజుని కలిసి సంఘీభావం తెలియజేసి ఘనంగా సన్మానించారు. పాదయాత్రలో ఎమ్మెల్సీ రఘురాజు వెంట కొద్ది దూరం మాజీమంత్రి బాలరాజు నడిచారు. కాగా పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్సీని పలు గ్రామాల ప్రజలు హారతులతో స్వాగతించి, వారు కూడా వెంట నడిచారు. ఈ పాదయాత్రలో ఎస్.కోట నియోజకవర్గము నుండి పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ మండల అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డిశంబరు 2, 3 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం

విశాలాంధ్ర - పార్వతీపురం : డిశంబరు 2,3 తేదీలలో నిర్వహించే ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని అందరూ వినియోగించుకొనేలా తెలియ జేయాలని జాయింటు కలెక్టరు ఆర్. గోవిందరావు రాజకీయ పార్టీల ప్రతి నిధులను కోరారు. కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముసాయిదా ఓటరు జాబితా ప్రకారం జిల్లాలో మొత్తం 770525 మంది ఓటర్లు ఉన్నారని, వారిలో పురుషులు 376220, స్త్రీలు 394240, థర్డ్ జెండర్ 65 మంది ఉన్నారని తెలిపారు. ఏప్రిల్ 15వ తేది నుండి ఇప్పటివరకు 18504 మందిని ఓటరు జాబితాలో చేర్చడం, 21431 తొలగింపులు చేయగా, 74799 సవ రణలు చేయడం జరిగిందని తెలిపారు. క్లైములు, అభ్యంతరాలను డిసెంబరు 9 వరకు స్వీకరించడం జరుగుతుందన్నారు. డిసెంబరు 26 నాటికి వాటిని పరిష్క రించడం జరుగుతుందని, 2024 జనవరి 5న తుది జాబితా ప్రచురణ సిద్ధం అవు తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం రోజుల్లో పోలింగ్ కేంద్రాలు వద్ద బూత్ స్థాయి అధికారులు ఉంటారని పేర్కొన్నారు. బూత్ స్థాయి అధికారులు వద్ద ఫారం - 6, ఫారం - 7, ఫారం - 8 అందు బాటులో ఉంటాయని ఆయన చెప్పారు. ఒకేసారి పెద్ద ఎత్తున ఓటరు నమోదు దరఖాస్తులు స్వీకరించడం జరగదని స్పష్టం చేశారు. 37 బియులు, 17 సియులు, 49 వివిపాట్లను సాంకేతిక లోపాలు గుర్తించిన కారణంగా బి.ఇ.ఎల్. బెంగు ళూరుకు తిప్పిపంపడం జరుగుతుందని తెలిపారు. ఎలక్ట్రానిక్ ఓటింగు మిషన్లపై ప్రజలకు అవగాహన కొరకు ప్రత్యేకంగా అవగాహనా కార్య క్రమాలు నిర్వహించడం జరుగుతుందని రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో ప్రజలను పాల్గొనేలా ప్రోత్సహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జే.వెంకటరావు మాట్లాడుతూ శుద్ధమైన ఓటరు జాబితా తయారీకి ముసాయిదా ఓటరు జాబితాలో గల అభ్యంతరాలను తెలియజేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా చేర్చాలని, చనిపోయిన, శాశ్వతంగా వలస పోయిన, పెళ్లయిన, అనర్హులైన వారి పేర్లను తొలగింపులను ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో టిడిపి ప్రతినిధి వెంకటనాయుడు, బిజెపి ప్రతినిధి వి.అప్పారావు, లోక్ సత్తా ప్రతినిధి ఎ.ప్రభాకరరావు,ఆప్ పార్టీ ప్రతినిధి పి.రవికుమార్, వైసిపి పార్టీ ప్రతినిధి ఎస్.ఉమామహేశ్వరరావు, జనసేన ప్రతినిధి శీనివాసరావులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : నగరంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలోనూ, బొడ్డువారి జంక్షన్ లోనూ జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి పాల్గొన్నారు. ఆయా ప్రాంతాలలో ప్రజలకు అందుతున్న వైద్య సేవల పై ఆరా తీశారు. ప్రతి విభాగాన్ని పరిశీలించారు. అనంతరం మేయరు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యా వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, అందులో భాగంగా ప్రజల ఆరోగ్యం పట్ల మరింత ప్రత్యేక శ్రద్ధ కనబరిచి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. ఇప్పటివరకు 19,500 పైగా ప్రజలు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకున్నారన్నారు. అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు చేసేందుకు కూడా రిఫరల్ చేయడం జరిగిందన్నారు. జనవరి నుండి మరో విడత ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. నేత్ర పరీక్షలు కూడా చేసి అవసరమైన వారికి ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కంటుభుక్త తవిటి రాజు, సుధీర్, అయ్యప్ప, భాషా తదితరులు పాల్గొన్నారు.

టిడిపి గెలుపునకు అందరు కృషి చేయాలి : నిమ్మక జయకృష్ణ

విశాలాంధ్ర - సీతంపేట : మండలం ధబర గ్రామంలో పాలకొండ నియోజకవర్గం ఇంచార్జ్ నిమ్మక జయకృష్ణ సీతంపేట మండల పార్టీ అధ్యక్షులు సవర తోట మొఖలింగం ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి బాబు షూరిటీ -భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సంద ర్భంగా జయకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గెలుపు పాలకొండ నియోజకవర్గం లో టిడిపి గెలుపుకు అందరూ కలిసి సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. మినీ మేనిఫేస్టోలోని సూపర్ సిక్స్ అంశాలును వివరిస్తూ ఖచ్చితంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా మళ్లీ చంద్రబాబునాయుడు గారు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.రాష్ట్ర పరిస్థితులను అధ్యయనం చేస్తున్న ఏకైక వ్యక్తి చంద్రబాబు నాయుడు గారేనని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు గారిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు పైన ఉందని అన్నారు. ఆంధ్రప్రదేశ్లో పరిపాలన సక్రమార్గంలో ఉండాలంటే చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా మళ్లీ రావాల్సిందేనని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం సవర రవి,సవర సంజయ్,సవర శంకర్,సాయి,సవర బాలరాజు గ్రామపెద్దలు మహిళలు ముఖ్యలు పాల్గొన్నారు.

కార్తీక్‌ను అభినందించిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో రజిత పథకాన్ని సాధించిన కార్తీక్ ను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ప్రత్యేకంగా అభినందించారు. రజిత పథకాన్ని, ప్రశంసా పత్రాన్ని అందించి ప్రోత్సహించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ మధ్య కడపలో జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో ముడి దములోని ఇన్స్ ప్రో పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కార్తీక్ రజిత పథకాన్ని కైవసం చేసుకున్నాడు. ఈ మేరకు రజిత పథకాన్ని, ప్రశంసా పత్రాన్ని అందించిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ క్రీడారంగంలో నగర ఖ్యాతిని మరింత ఇనుమడింప జేసేందుకు యువ క్రీడాకారులు మరింతగా కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి క్రీడలకు ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తున్నారన్నారు. విద్యతో పాటు క్రీడలలో మంచి ప్రతిభను కనబరిచి మరిన్ని పథకాలు సాధించాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోచ్ సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కాసాపేటలో రాష్ట్రానికి సీఎం జగన్ ఎందుకు కావాలంటే

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని కాసాపేట గ్రామసచివాలయంలో బుదవారం సాయంత్రం గ్రామ సచివాలయం దగ్గర ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు .ముందుగా సచివాలయం ఎదుట అభివృద్ధి, సంక్షేమం పనులకు సంబంధించి డిజిటల్ పైన్ బోర్డును ఎంపిడిఓ ప్రసాద్, ఈఓపిఆర్డీ వర్మ,సచివాలయం సెక్రటరీ మురళి, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని ప్రారంభం చేశారు.అనంతరం జెండాను మండల పార్టీ అధ్యక్షుడు బొంగు చిట్టిరాజు, ఎంపిపి ప్రతినిది బలగ శ్రీరాములు, జెడ్పీటీసీ బాబ్జిలు మండల, గ్రామనాయకులు ఎగురవేసి, కార్యక్రమ ఆవశ్యకత గురించి వివరించారు.అనంతరం ఇంటింటికీ వెళ్లి అభివృద్ధి కరపత్రాలు పంపిణీ చేసారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ తేలు దనాంజయమ్మ సత్యంమాస్టారు, గ్రామ పెద్దలు తెంటు వెంకట అప్పలనాయుడు, శ్రీను, పోల ఈశ్వరనారాయణ, ఆర్వీ పార్ధసారథి, కురమాన శ్రీను, ఎస్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతతో ఇంజనీరింగ్ పనులు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర - సీతంపేట : ప్రభుత్వం ద్వారా మంజూరు అయిన ఇంజనీరింగ్ పనులను వేగవంతం చేయాలని ఐటిడిఎ పీవో కల్పనకుమారి అన్నారు. బుధవారం పీఆర్ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. పీవో మాట్లాడుతూ కాంట్రాక్టర్ లతో సమావేశాలు నిర్వహించి పనుల వేగవంతానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. బిల్లుల అప్లోడింగ్ కూడా త్వరితగతిన చేయాలని అన్నారు. ప్రభుత్వం నుంచి బిల్లుల త్వరితగతిన చెల్లింపులు అయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ సెంటర్లు భవనాలను మరియు రహదారులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు.

మైక్రోఫైలేరియా సర్వే నిర్వహణ

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం మండలం నరిసిపురం గ్రామంలో మంగళవారం రాత్రి జిల్లా మలేరియా అధికారి ఎన్ఎంకె తిరుమల ప్రసాద్ ఆద్వర్యంలో మైక్రోఫైలేరియా సర్వే నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సర్వేలో బాగంగా గ్రామ ప్రజలకు రక్త నమూనాలు తీసి జిల్లాకు పంపించి అందులో ఫైలేరియా ప్రభావిత రోగులను గుర్తించి వారికి తగిన చికిత్స, మందులు అందజేస్తామని తెలిపారు. అదే విధంగా ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే దోమలు పెరుగుదల ఉండదని తద్వారా దోమల వల్ల వచ్చే మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ వ్యాదులు రాకుండా ఉంటాయని తెలిపారు. ఇది వరకు ఉన్న ఫైలేరియా రోగులకు ముదిరి పోకుండా సరియైన మందులు అందజేస్తున్నామని తెలిపారు. ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అదికారి ధనుంజయ, సూపర్ వైజర్లు లోకనాదం, రాజేంద్ర, జయగౌడ్, ఎఎన్ఎం, ఎంఎల్ హెచ్పి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

లింక్ రోడ్లు ప్రతిపాదనలు తయారు చేయండి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : నియోజకవర్గంలోని ప్రధాన రహదారులు కలుపుతూ రైతుల సౌకర్యార్థం లింకు రోడ్ల ప్రతిపాదనలు తయారు చేయాలని శాసనసభ్యులు అలజంగి జోగారావు అన్నారు. బుధవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ సాధారణ సమావేశం నిర్వహించారు. సాధారణ సమా వేశంలో ఎమ్మెల్యే సూచనలతో గత అభివృద్ధి ప్రతిపాదనలకు రీ టెండర్లు పిలవటంతో పాటు లింక్ రోడ్లు నిర్మాణంనకు నూతన ప్రతిపాదనలకు పాలకవర్గం ఆమోదం తెలిపింది. అనంతరం రెండు మండలాల నుండి కొత్తగా ముగ్గురు డైరెక్టర్లను నియామకం కాగా పార్వతీపురం మండలం నుండి భూతల మంగమ్మ సీతానగరం మండలం నుండి బుడితి పద్మావతి, బక్కు శ్రీదేవి లకు కార్యవర్గం సభ్యులు అంతా అభినందించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సమావేశంలో ఏఎంసి చైర్పర్సన్ మరడాన భాగ్యశ్రీ, వైస్ చైర్మన్ వానపల్లి శంకర్రావు, డైరెక్టర్లు, ఏఎంసీ సెక్రెటరీ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బ్రహ్మ కుమారిస్ ఆధ్వర్యంలో భయ్యా ధూజి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : బ్రహ్మ కుమారిస్ ఆధ్వర్యంలో బుధవారం భయ్యా ధూజి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రహ్మ కుమారిస్ జిల్లా ఇంచార్జి బి.కే. అన్నపూర్ణ మాట్లాడుతూ "భయ్యా ధూజీ" అనే పేరుతో ఉత్తరదేశంలో బాగా ప్రాచుర్యం పొందిన భగినీ హస్త భోజనం సోదరుని క్షేమానికి సంబంధించినది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పోల్గొన్న డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వారి జీవితం లో ఆనందగా ఉండేందుకు సమయం కేటాయించడం లేదు అని , ఇంత జీవితంలో మనం సంపాదించిన ధనం తో పాటు ఉన్నవాటితో జీవితంలో సంతోషంగా ఉండేందుకు కూడా సమయం కేటాయించాలి అనే ఆలోచన కలిగి ఉండాలి అని తెలిపారు. పుట్టబోయే బిడ్డలకు కూడా సరైన సంస్కృతి సంప్రదాయలు అలవర్చాలి అని తెలిపారు. బ్రహ్మ కుమారిస్ సోదరులును సత్కరించాలి అనే మంచి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం. బ్రహ్మ కుమారిస్ సిద్ధాంతాలు జీవితం యొక్క ప్రాముఖ్యతని తెలియజేసే విధంగా ఉంటాయి అని కొనియాడారు. అనంతరం వచ్చిన ప్రతి ఒక్కరికి తిలకం దిద్ది సత్కరించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శంకర్ రావు, డాక్టర్ గోపాల్ రావు, డాక్టర్ సతీష్, బి.కే. మాధురి, బి.కే. మంజూష తదితరులు పాల్గొన్నారు

టీడీపీ, జనసేన పార్టీల ఆత్మీయ సమావేశం నిర్వహణ

విశాలాంధ్ర - పార్వతీపురం : పార్వతీపురం నియోజక వర్గంలోని తెలుగుదేశంపార్టీ, జనసేన పార్టీల ఆత్మీయ సమా వేశం బుదవారంనాడు స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగింది. ఉమ్మడి జిల్లాల జనసేన పార్టీ కో ఆర్డినేటర్ లోకం మాధవి మాట్లాడుతూ రెండు పార్టీలు కలిసి పోరాటంచేసి రానున్నఎన్నికలలో ఉమ్మడి పార్టీల గెలుపుకు కృషి చేయాలని, వైఎ స్సార్సీపీ ఓటమికి నడుముకట్టాలని కోరారు. ప్రజా స్వామ్యంను కూనీచేసిన వైఎస్సార్సీపీను గద్దె దించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్సీ జగదీష్, నియోజకవర్గ బోనెల ఇంచార్జి విజయ్ చంద్ర, జనసేన తరుపున కొత్తగా పార్వతీపురంకు నియమించబడిన సమన్వయకర్త అదాడ మోహనరావు, పార్వతీపురం, సీతానగరం మండలంలోని టీడీపీ నాయకులు గుంట్రెడ్డి రవికుమార్, బోను దేవీ చంద్రమౌళి, జి.చంద్రమోలి, కొల్లి తిరుపతిరావు తదితరులతో పాటు నియోజక వర్గంలోని జనసేననాయకులు పాల్గొన్నారు.

రబీలో మొక్కజొన్న అపరాలు మిశ్రమ వ్యవసాయంపై అవగాహన

విశాలాంధ్ర - గజపతినగరం : రిలయన్స్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో బుధవారం ఏరువాక కేంద్రం మరియు వ్యవసాయ శాఖ జిల్లా వనరుల కేంద్రం విజయనగరం వారు భాగస్వామ్యులుగా రవి కాలంలో మొక్కజొన్న అపరాల మిశ్రమ వ్యవసాయంపై మండలంలోని సీతారాంపురం పిడిసెల గ్రామాల్లో నిర్వహించారు అనంతరం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కే తేజేశ్వరరావు మాట్లాడుతూ వరి మాగానుల్లో చల్లుతున్న అపరాలు పెసలు మినుములు చెల్లె ముందు విత్తన శుద్ధి ఇమిడా క్లో ప్రైడ్ అనే మందుతో ఐదు గ్రాములు విత్తన శుద్ధి చేసుకోవాలన్నారు వరి తరువాత నేరుగా విత్తి మొక్కజొన్న రైతులు ఎత్తడానికి ఫ్లోర్ టెన్టేడియా అనే మందు కిలో విత్తనానికి కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలన్నారు ఇలా విత్తన శుద్ధి చేసిన మొక్కజొన్న పంటలో మొదటి దశలో కత్తెర పురుగు నివారించుకోవచ్చు అన్నారు.

ఘనంగా బిర్సా ముండ జయంతి

విశాలాంధ్ర - పార్వతీపురం : భారతీయ అటవీ జాతుల స్వాతంత్ర్య సమరయోధుడు, జానపదనాయకుడు బిర్సాముండాజయంతిని మరియు విక్షిత్ భారత్ సంకల్ప యాత్రను పురష్కరించుకొని గిరిజన స్వాభిమాన్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా స్థానికి ఆర్.టి.సి. బస్టాండు నుండి ఐ.టి.డి.ఎ. కార్యాలయం వరకు నిర్వహించిన ర్యాలీని ప్రోజెక్టు అధికారి సి.విష్ణు చరణ్ ప్రారంభించారు. ఈ సంధర్బంగా ప్రోజెక్టు అధికారి విష్ణు చరణ్ మాట్లాడుతూ బిర్సాముండా భారత స్వాతంత్ర్యోద్యమచరిత్రలో ఒక ప్రముఖ వ్యక్తిగా నిలిచి పోయారని, భారత పార్లమెంటులోని సెంట్రల్ హాలు నందు చిత్రపటంఉంచి సత్కరింపబడిన ఏకైక ఆటవిక జాతుల నాయకుడు బిర్సా ముండా అన్నారు ర్యాలీ అనంతరం పురపాలక చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి అధ్యక్షతన ఐ.టి.డి.ఎ. సమావేశమందిరంలో సమావేశం నిర్వహించారు. స్వాతంత్ర్య సమర యోదులు మరియు గిరిజన నాయకులు అల్లూరి సీతారామరాజు,బిర్సా ముండా, మల్లుదొర, గంటందొర, బోనంగి పండు పడాల్, కుదుముల బయ్యన్న, హను మంతప్ప, దిప్పల సూరన్నదొర చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయన జీవిత చరిత్రను వివరించారు. ఈ సమావేశంలో చైర్ పర్సన్ మాట్లాడుతూ మన దేశస్వాంతంత్ర్యం కొరకు ఎందరో ప్రాణత్యాగం చేసారని, వారి త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్రమన్నారు. ఈకార్యక్రమంలో సహాయ ప్రోజెక్టు అధికారి, పి.మురళీధర్, డిఈఓ ప్రేమ్ కుమార్, వెలుగు ఎపిడి సత్యంనాయుడు, జీసిసి డివిజనల్ మేనేజర్ మహేంద్ర,ఐ.టి.డి.ఎ. ఉద్యోగులు, విద్యార్థుల, గిరిజన సంఘ నాయకులు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

గిరిజనులు అభివృద్ధి చెందాలంటే సమసమాజ స్థాపన జరగాలి

గిరిజన కమిటీ చైర్మన్ డాక్టర్ డివి.శంకర్రావు

విశాలాంధ్ర - మెంటాడ : గిరిజనులు హరిజనులు ధనికులు అని వర్గ విభేదాలు లేకుండా అందరూ సమాజ స్థాపనలో కలసిమేలసి ఉండాలని తద్వారా గిరిజన అభివృద్ధి సునాయాసంగా జరుగుతుందని గిరిజన కమిటీ చైర్మన్ డాక్టర్ డివి.శంకర్రావు అన్నారు. బుధవారం మండలంలోని ఆశ్రమ పాఠశాలలో ట్రైబల్ వెల్ఫేర్అధికారి చంద్రశేఖర్ అధ్యక్షతన సమావేశం జరిగింది .గిరిజనుల హక్కుల కోసం పోరాడి గిరిజనులలో చైతన్యం తీసుకొచ్చిన జన భారతీయ గౌరవ వికాస్ భగవాన్ బిర్సా ముండా 149వ జయంతి వేడుకలు నిర్వహించారు .అనంతరం శంకర మాట్లాడుతూ గిరిజనులకు వైద్యం సక్రమంగా అందించడం కొరకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టి వైద్యం అందరికీ అందించగలిగారని గిరిజన విద్య కొరకు యూనివర్సిటీలు మంజూరు చేశారని గిరిజనుల హక్కుల కాపాడుకోవడం కొరకు చక్కని విద్యా బుద్ధులు నేర్పించారని గిరిజన గ్రామాలకు తాగునీరు వైద్యం విద్య రహదారి వంటిఇతర సౌకర్యాలు కల్పించుకోగలరని అలాగే గిరిజనులు నువ్వు సాగు చేస్తున్న భూములకు ఆర్ ఓ ఎఫ్ ఆర్ 2006 చట్టం ప్రకారం పట్టాలు కూడా ఇవ్వడం జరిగిందని రైతు భరోసా కూడా కల్పించడం జరిగిందని వాటి తో గిరిజనులు అభివృద్ధి చెందుతూ వస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గిరిజన విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో లోతుగెడ్డ సర్పంచ్ భీమారావు , ఆంధ్ర వైసీపీ నాయకులు వాకపల్లి నాగరాజు, డీటి వెంకట్రావు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కుక్కల స్కామ్‌పై ఆర్.డి విచారణ

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : విజయనగరం కార్పొరేషన్ పరిధిలో జరిగిన కుక్కల స్కామ్ పై రాష్ట్ర మున్సిపల్ రిజనల్ డైరెక్టర్ నాగరాజు విచారణ జరిపారని ఆంధ్రప్రదేశ్ గో. సంరక్షణ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు 'జీవబంధు ' లోగిశ. రామకృష్ణ తెలిపారు. వారం ఫిర్యాదు దారుడు లోగిశ. రామకృష్ణ తో విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడరు. ఈ ఏడాది లో మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న వందలాది అమాయక నోరు లేని మూగ జీవాలు అయిన కుక్కలను కుటుంబ నియంత్రణ చేసే పేరుతో చిత్తూరు, తమిళనాడు నుండి గుండాలను తీసుకు వచ్చి హింసత్మాకంగా దుడ్డు కర్రలతో, రాళ్లతో బాది, వైర్లతో వాటి పీకలకు ఉరివేసి చంపివేసారన్నారు. మరికొన్ని కుక్కలకు ఆపరేషన్లు పేరిట కడుపుకోసి అవి మానకుండానే బయటకు వదిలి వేయడంతో పేగులు బయటకు వచ్చి మరణించాయన్నారు. ఎటు వంటి కుటుంబ నియంత్రణ సామాగ్రి, మిషనరీ లేకుండా ఒకే బ్లేడ్ తో 30కుక్కలకు ఆపరేషన్లు చేశారన్నారు. ఆపరేషన్ చేసిన ఒక్క కుక్క కూడా బ్రతికిలేదన్నారు. ఎనిమల్ బర్త్ కంట్రోల్ యాక్టు 2001 నిబంధనలు పాటించకుండా కాసుల కోసం కక్కుర్తి పడి అమాయక జీవాలను చంపిన మున్సి పల్ కమీషనర్, ఆరోగ్య శాఖ అధికారులు పై చర్యలు తీసుకొని ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిన వారిపై ఆ సొమ్ము రికవరీ చేయాలనీ ఫిర్యాదు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు కె. వి. ఆర్. సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు మద్దెల. సోంబాబు, కార్యదర్శులు ఎద్దు. మనోహర్, పేరూరి. యుగుందర్, టోంపల. నాగరాజు, సిమ్మల. శంకర్‌రావు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర క్రీడలపై అవగాహన

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఆడుదాం ఆంధ్ర క్రీడలపై సచివాలయం ఉద్యోగులకు విజయనగరం జిల్లా స్పోర్ట్స్ సిఈఓ బి.రామ్ గోపాల్ ఎస్.కోటలో గల ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం అవ గాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో ఆడుదాం ఆంధ్రలో ఉండే ఐదు క్రీడలైన వాలీబాల్, కోకో, బ్యాడ్మింటన్, కబడ్డీ, క్రికెట్‌లపై వివరించారు. ప్రతి సచివాలయంలో ఈ ఐదు క్రీడలు నిర్వహించి ఇందులో గెలుపొందిన క్రీడాకారులు మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని స్పష్టం చేశారు. సచివాలయ స్థాయి, మండల స్థాయి పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు నగదు పారితోషం ఉండదని తెలిపారు. నియోజవర్గ స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిలో పాల్గొనే క్రీడాకారులకు నగదు బహుమతులు ఉంటాయని వెల్లడించారు. సచివాలయం స్థాయిలో పాల్గొనే క్రీడాకారులకు స్పోర్ట్స్ మెటీరియల్ ఇవ్వబడుతుందని, ఈ పోటీలలో 15 సంవత్సరాలు దాటిన క్రీడాకారులు క్రీడాకారినులు ఎవరు సచివాలయంలో వారి పేర్లు నమోదు చేసుకోవాలని, ఒక క్రీడాకారుడు రెండు గేమ్స్ మాత్రమే ఆడాలని సూచించారు. సచివాలయం సిబ్బందికి ఎస్.కోట మండల క్రీడా కోఆర్డినేటర్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు జి. లక్ష్మణరావు ఈ ఐదు క్రీడాంశాలు, నియమ నిబంధనలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పిడి డిఆర్డిఏ లక్ష్మి , జిల్లావెయిట్ లిఫ్టింగ్ కోచ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఇన్నర్ వీల్ కమిటీకి మహిళా పార్కు నిర్వహణ బాధ్యతలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : నగరంలోని మహిళా పార్కు ఉన్నత నిర్వహణకై ఇన్నర్ వీల్ క్లబ్ ప్రతినిధులతో కూడిన కమిటీకి అప్పగిస్తున్నట్లు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి వెల్లడించారు. 17వ డివిజన్ ప్రకాశం పార్కును ఆరు నెలల క్రితం మహిళా పార్కుగా తీర్చిదిద్దారు. పార్కులో క్రీడా సామాగ్రి, వ్యాయామ పరిక రాలతో పాటు ఈత కొలను కూడా ఏర్పాటు చేశారు. అలాగే సాయంత్రం సమయాలలో ప్రొజెక్టర్ తో వినోద కార్యక్రమాలు ప్రదర్శించే విధంగా వేదికను కూడా నిర్మించారు. పర్యటక శాఖ మంత్రి రోజా మహిళా పార్కును ప్రారంభించారు. కేవలం మహిళలకే ప్రవేశాన్ని కల్పిస్తూ పార్కును నిర్వహణను చేపట్టారు. ఆరు నెలలు గడిచినప్పటికీ పార్కు మరింత ఆహ్లాదకరంగా రూపుదిద్దుకుంది. చూపరులను కట్టిపడేసే విధంగా తయారైంది. ప్రతి బుధవారం పార్కునకు సెలవు ప్రకటించి నిర్వహణ చర్యలు చేపట్టేందుకు నిర్ణయించారు. దీనివల్ల ఈ రోజు మహిళా పార్కు పరిశీలనకై డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, లయ యాదవ్‌తో పాటు కమిటీ సభ్యులతో పార్కు వద్దకు చేరుకున్నారు. మహిళా పార్క్ అంతా అశాంతం పరిశీలించి నిర్వహణ సక్రమంగా ఉండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ నగరంలో మహిళల కోసం ప్రత్యేకంగా పార్కును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా పిల్లల కోసం బాలల దినోత్సవం రోజున పార్కు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. మహిళా పార్కునకు మరింత ఆదరణ పెరిగి ఎక్కువమంది వచ్చే విధంగా చూసేందుకు అవసరమైన నిర్వహణ బాధ్యతలను ఇన్నర్ వీల్ క్లబ్ మహిళ ప్రతినిధులకు అప్పగించేందుకు నిర్ణయించడమైందన్నారు. మహిళలతో కూడిన కమిటీని ఇప్పటికే నియమించినట్లు చెప్పారు. పార్కులో వినూత్న కార్యక్రమాలు చేపట్టేందుకు ఎక్కువమంది తో ఆదరణ పెరిగే విధంగా చూడాలని కోరిన పిదప మహిళా కమిటీ సభ్యులు కూడా సమ్మతించినట్లు చెప్పారు. పట్టణం కార్పొరేషన్ స్థాయికి ఎదగడంతో అదే స్థాయిలో నగరీకరణ దిశగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అందుకు ప్రజలు, అధికారులు సహకారం అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ ప్రతినిధులు ఉమా బాలాజీ, కమిటీ ప్రతినిధులు, నగరపాలక సంస్థ ఈఈ దక్షిణామూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ సాంబమూర్తి,తదితరులు పాల్గొన్నారు.

గజపతినగరం గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

విశాలాంధ్ర - గజపతినగరం : గజపతినగరం శాఖ గ్రంథాలయంలో బుధవారం పుస్తక ప్రదర్శన కార్యక్రమం జరిగింది గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గజపతినగరంలోని ఏఎస్ఎన్ఎల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌరీ శంకర్రావు పాఠశాల విద్యార్థులకు పుస్తక ప్రాముఖ్యత గూర్చి వివరించారు విశ్రాంత ఉద్యోగులు త్రినాధరావు బంగారు నాయుడు గ్రంథాలయ అధికారి స్వప్న తదితరులు పాల్గొన్నారు.